ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 05, మే 2025 | 16 పేజీలు





## నెరవేరుతున్న మధిర ప్రజల చిరకాల వాంఛ

రూ.128 కోట్లతో అండర్ డ్రైన్ పనులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం

2వ పేజీలో...

## అకాల వర్షాలతో ఆగం

ఇబ్బందులు పడుతున్న వరి రైతులు

కల్లాల్లో తడిసిపోతున్న వడ్లు







# మృగాల కన్నా ఎక్కువ ఏం ఎదిగాం?

- రుణ బలిపీఠంపై అమాయక గిరిజన మహిళలు
- గరిష్ఠంగా రూ.8 వడ్డీ
- రక్తం పీల్చేస్తున్న ఫైనాన్స్ దళారీలు
- యదేచ్ఛగా కమీషన్ల దందా
- నిరక్షరాస్యుల జీవితాలతో బ్రోకర్ల చెలగాటం
- ఈ పాపంలో కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్‌కీ వాటా
- తెలంగాణాలో ఆంధ్రా ఆస్థుల తనఖా

## పేద జీవుల్ని బతికుండగానే పీక్కుతింటున్నాం

అశ్వారావుపేట-ప్రభాతవార్త

నిజమే..మృగాల కన్నా మనం ఎక్కువ ఏం ఎదిగాం. నేటి సభ్య సమాజంలో మనల్ని మనం ఇలా హద్దులు దాటి నిందించుకోవడం సహేతుకం కాకపోవచ్చు. కానీ కొందరు దళారీలు పోగై.,అక్షరం ముక్క రాని కడు గిరిజన మహిళా పేదలను రూ.లక్షల రుణాల ఊబిలో దింపేసి వాళ్ళ ఉసురు పోసుకుంటుంటే.,ఆ అభాగ్యులు పడుతున్న నరక వేదనని చూస్తున్నప్పుడు


పరీక్ష ఏదైనా విజయం "రెజొనెన్స్"దే!

SSC-2025లో సాటిలేని మేటిఫలితాలతో

రెజొనెన్స్ VDO's Colony

578 578

G. GNANA DEEPTHI H.T. No. 2531101864 600

G. JASWITHA H.T. No. 2531102276 600

571/600 CH.V.SAI SHABARI HT No. 2531102276
563/600 D.RUTHWIKA HT No. 2531101880
562/600 B.UDAYASRI HT No. 2531102260
561/600 AYESHA HT No. 2531101151
561/600 GATLA TAGOORE HT No. 2531102308
560/600 VANKUDOTH LOKESH HT No. 2531102755
558/600 KANDIRAJU VINESH HT No. 2531102701
554/600 RAVELLA SAI TEJA HT No. 2531102765
554/600 VALLOJI MOAKSHA HT No. 2531101001
553/600 K. AKSHITH CHOWDARY HT No. 2531102146
551/600 CH.SRIVALLI HT No. 2531101083
548/600 TUMU SADHVI TEJA HT No. 2531102839
548/600 YERRA RAMYA HT No. 2531102522
546/600 ZUBIA MIRZA HT No. 2531102643
543/600 ANUGOJU CHAITHANYA HT No. 2531102833
534/600 KURAKULA THAPSI PRIYA HT No. 2531102709
533/600 GOUNI NARESH HT No. 2531100975
533/600 PUSULURI PRUDHVI HT No. 2531101515
531/600 V. SATHWIK HT No. 2531102789

ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన మా విద్యార్థులకు, అందించిన అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ఖమ్మం జిల్లాలోనే ISO 9001:2008 Certificate కలిగిన ఏకైక విద్యాసంస్థ

Resonance Info School

VDO's Colony, KHAMMAM.

9989348202, 8886662282.




ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారు వనవాసం చేసిన ప్రదేశం సీతవాగు వద్ద సీతమ్మ వారి నారచీరల ప్రదేశం యాత్రికులు భక్తులు చూడదగ్గ ప్రదేశం పర్ణశాల. దుమ్ముగూడెం మండలం


అక్షరమే ఆయుధంగా మలిచి నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ ప్రజా సమస్యలపై సమరం చేస్తూ పత్రిక రంగంలో ప్రభంజనాన్ని సృష్టిస్తున్న తెలుగు జాతీయ దినపత్రిక

వార్త దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



మామిడి అశోక్ కుమార్

తహశీల్దార్, దుమ్ముగూడెం (కార్యాలయ సిబ్బంది)

## మృగాల కన్నా ఎక్కువ ఏం ఎదిగాం ?

(మొదటి పేజీ తరువాయి..)

ఎవరికైనా ఆ పదాన్ని వాడటంలో తప్పేంటని అనిపించదా ? ఖచ్చితంగా అశ్వారావుపేట పట్టణంలో ఇప్పుడిదే జరుగుతున్నది. గిరిజన పేద మహిళల ఆర్థిక అవసరాలను ఆసరా చేసుకుని, కొన్ని ప్రైవేటు బ్యాంకులు రెచ్చిపోతున్నాయి. గరిష్ఠంగా రూ.8 ల వడ్డీతో వాళ్ళని కట్టుబానిసల్లా కట్టిపారేస్తున్నాయి. సందుసందునా ఇదే అనాగరికం రాజ్యమేలుతున్నది. ఇదే నిలువుదోపిడీ పట్టపగలే పట్టపగ్గాల్లేకుండా., పేదల్ని బతికుండగానే రక్తం తాగేస్తున్న బాధాకర సన్నివేశాలు నిత్యకృత్యమయ్యాయి.

**ఈ గిరిజన మహిళల బాధ వర్ణనాతీతం**

భూక్యా అలీమా..భూక్యా చిత్ర అనే ఇద్దరు నిరక్షరాస్య నిరుపేద గిరిజన మహిళలు తెలంగాణా-ఆంధ్రా సరిహద్దుల్లో ఏవో చిరు వ్యాపారాలు చేసుకుంటూ కనాకష్టంగా జీవితాలు లాగిస్తున్నారు. పారలు-గునపాలు-ప్లాస్టిక్‌పూలు-రోళ్ళు-రోకళ్ల- ఇలాటి వాటిని అమ్ముకుంటూ రోజులు వెళ్ళదీస్తున్నారు. వీళ్లకొచ్చే ఆదాయం చాలా స్వల్పం. గడచిన మూడు దశాబ్దాలుగా ఈ స్టేట్ బౌండ్రీలో ప్రభుత్వ భూమిలో చిన్నచిన్న ఇళ్ళు కట్టుకుని పిల్లాజల్లాతో బతుకుతున్నారు. ఇలా కొనసాగుతుండగా ఈ మధ్య పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన కొన్ని ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలు ఈ పేదరికంమీద కన్నేశాయి. వీళ్ళని ఎలాగైనా తమ బుట్టలో కమ్మేయడానికి ప్రణాళికలు అమలు చేశాయి. ఈమేరకు 2024 మే నెల్లో ఆ ఇద్దరు అమాయక గిరిజన మహిళల్ని "ఫైనాన్స్ బలిపీఠం" ఎక్కించేశాయి. హౌసింగ్‌లోన్‌ల పేరుతో ఉరి బిగించాయి. రూ.7లక్షల మొత్తం రుణమైతే రూ.3లక్షలు కమీషన్ మింగేసి రూ.4లక్షలు చేతిలో పెట్టడం, అలానే రూ.10లక్షలైతే రూ.7లక్షలు మాత్రమే వీళ్ళకి చెల్లించడం జరిగిందని బాధితులు ప్రభాతవార్తకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆ ఖర్చులనీ ఈఖర్చులనీ తమను కత్తుల బోనులోకి నెట్టేశారంటూ వారు తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలసరి వాయిదాలు నిద్రలేకుండా చేస్తున్నాయని, రూ.7లక్షల రుణానికి రూ.17లక్షల దాకా చెల్లించాల్సి వస్తున్నది, అతి తక్కువ వడ్డీ అంటేనే తాము ఈరొంపిలోకి దిగామని, తీరా వాస్తవాలు మరోలా ఇలా ఘోరంగా ఉన్నాయని వారు మదనపడుతున్నారు. మధ్య దళారీలు తమను బతికుండగానే పీక్కుతిన్నారని రోధిస్తున్నారు.

**ఆంధ్రా సొత్తుకి తెలంగాణాలో తనఖాలేంటో ?**

కంపెనీ చట్టం కింద రిజిస్టరైన ఓ ఫైనాన్స్ సంస్థ ఈ రుణాలిచ్చింది. పేదలకు ఇప్పుడు నెలవాయిదాలు చెల్లించడం కష్టంగా మారవచ్చుగానీ.,నిజానికి ఇష్టమయ్యే రుణం తీసుకున్నప్పుడు తీరా ఈరోజున తమకు అన్యాయం జరిగిందని ప్రతిఘటించడం సహేతుకం కాకపోవచ్చు. కాదు కూడా. ఐతే ఈ ప్రక్రియలో వ్యవస్థాగత లోపాలు చాలా కనిపిస్తున్నాయి. బాధిత మహిళలిద్దరి ఇళ్ళు తెలంగాణా భూభాగంలోని అశ్వారావుపేట గ్రామ పంచాయతీలో ఉన్నట్లు టాక్స్ రశీదులు ఉంటే ఉండవచ్చు గానీ.,నిజానికి గూగుల్ మ్యాప్‌లో చూస్తే ఈ ప్రదేశం ఆంధ్రాలోని ఏలూరు జిల్లాకు వెళ్ళిపోయింది. కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ ( 04.04.2024 న పనిచేసిన అధికారి) యదేచ్ఛగా ఏపి ప్రాపర్టీని (ఇళ్ళను) తెలంగాణాలో తనఖా రిజిస్ట్రేషన్ (సింపుల్ మార్టిగేజ్ డీడ్) చేసిపారేశారు. ఐతే ఆయన ఇంటిపన్ను రశీదులను అడ్డుపెట్టుకుని తప్పించుకుందామనుకున్నారేమోగానీ ఇక్కడే ఇరుక్కున్నారు. ఎందుకంటే ఈ ఇళ్ళన్నీ ఆంధ్రాలోనివని ఆయన ఫైల్‌చేసిన డీడ్‌లోనే పెట్టిన గూగుల్‌మ్యాప్ స్పష్టం చేస్తున్నది. అంతే కాదు ఇప్పుడేవైతే మార్టిగేజ్ చేశారో ఆ ఇళ్ళకు బదులుగా ఇవతలికొచ్చి తెలంగాణా భూభాగంలోని వేరే హౌసెస్‌ని గూగుల్ ఫొటోస్‌తీసి వాటిని ఫైల్లో జతపరిచారు. అంటే అసలు రిజిస్టర్ కాబడ్డ ఇళ్ళు రికార్డులోనే లేవన్నమాట. పైగా ప్రభుత్వ భూముల్లో కట్టిన ఇళ్ళను ఇంటినెంబర్ ఆధారంగా ఏవిధంగా గిఫ్ట్ ఇచ్చారో కూడా తేలాలి. అంతా సవ్యంగా ఉన్నంతదాకా ఇబ్బంది లేదు. ఇప్పుడు సమస్య సబ్‌రిజిస్ట్రార్ మెడకు చుట్టుకుంటున్నది. రుణం తీసుకున్నప్పుడు ఖచ్చితంగా ఆయా ఫైనాన్స్ కంపెనీలకు తీసుకున్న డబ్బు అణాపైసలతో సహా కట్టాల్సిందే. అందులో మరో వాదన ఉండకూడదు. ఐతే ఇప్పుడు ఈ కేసులో మాత్రం పరిస్థితులు వేరుగా ఉన్నాయి. తమను నమ్మించి తమ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నిలువునా రుణగ్రస్తుల్ని చేశారంటూ బాధితులు "జాతీయ ఎస్‌టి కమీషన్లో ఫిర్యాదు" చేయడానికి సిద్ధమయ్యారు. కొన్ని గిరిజన సంఘాలు ఈ బాధ్యతను భుజానికెత్తుకున్నాయి. ఇప్పుడు అక్కడ కేసు రిజిస్టర్ అయితే కనుక ఇటు సబ్‌రిజిస్ట్రార్‌కి అటు ఫైనాన్స్ కంపెనీలకు కూడా ఇబ్బందే. ఎలా అంటే విచారణ లోతుగా జాతీయ స్థాయిలో జరుగుతుంది. అసలీ ఇళ్ళు తెలంగాణాలో ఉన్నాయా ఆం ధ్రావా అనేది తేలుతుంది. పైగా ఈ ఇళ్ళు ప్రభుత్వ భూమిలో ఉన్నాయి. అందువల్ల "అలీమా-చిత్ర" అనే మహిళలకు దీనిపై ఎలాంటి యాజమాన్య హక్కులూ ఉండవు. కాబట్టి వీళ్ళు నెలవారీ కిస్తీలు కట్టకపోతే ఫైనాన్షియర్లు ఖచ్చితంగా జప్తు చేస్తారు అది రూల్. మరి ఇప్పుడు ఆ మహిళలిద్దరికీ వారి ఇళ్ళపై ఎలాంటి హక్కులు లేనప్పుడు ఫైనాన్స్ కంపెనీలకు మాత్రం హక్కులు ఎలా సంక్రమిస్తాయి. ఒకవేళ జప్తు చేయాలంటే ఇలాంటి పరిస్థితుల్లో కోర్టు ఆర్డర్లు కావాలి. వ్యవహారం కోర్టుల దాకా వెళితే అవి తెగేదెప్పుడు. "నెలవారీ కిస్తీలు ఆపేస్తే జప్తుకి వెళ్ళాలి". అంతకుమించి చర్యలు తీసుకోవడానికి ఈ పేదల దగ్గర ఏముంది కనుక. జప్తు చేయాలంటే అది ప్రభుత్వ భూమి. పైగా తెలంగాణా రాష్ట్రానికి ఈ ఆస్తితో ఎలాంటి సంబంధం లేదు.

కాబట్టి ఈ ఫైనాన్స్ వ్యవహారం గమ్మత్తుగానే ఉండేలా ఉంది. భారత కంపెనీ ఏక్ట్-1956(ఆ తర్వాత 2013 చట్టం) కింద రిజిస్టరైన సంస్థలు సెక్షన్-29ఎ నేషనల్ హౌసింగ్ బ్యాంకింగ్ ఏక్ట్-1987 ద్వారా హోమ్‌లోన్స్ ఇవ్వడానికి అర్హత కలిగి ఉంటాయి. అందులో వాదోపవాదాలకు తావులేదు. కాకపోతే ప్రస్తుత ఇంటిరుణాల విషయంలో కొన్ని చిక్కులు ఎదురుకావచ్చు. ఎందుకంటే ఇలాటి రుణాలిచ్చేప్పుడు అప్పుల చెల్లింపు సామర్థ్యాన్ని అంచనా వేయాలని రూల్స్ చెబుతున్నాయి. "రీపే కృపాసిటీని" పరిగణలోకి తీసుకోకపోతే వసూళ్ళు కష్టమౌతాయి. ఇప్పుడు ఈ "అలీమా-చిత్ర" ల అంశాన్నే చూద్దాం. వీళ్ళకి రుణాలిచ్చినప్పుడు వారుండే ఇళ్ళను తనఖాగా పెట్టుకున్నారు. లోన్ పే చేయకపోతే ఆ హామీని అమ్మడమో లేదా వేలం వేయడమో చేసి, అప్పు రాబట్టుకోవాల్సి ఉంటుంది.

కానీ అసలు రుణగ్రహీతకే ఆ ఆస్తిపై హక్కులేనప్పుడు., ఈ తంతుకు చట్టపరమైన వెసులుబాటు ఉంటుందా అనేది చాలా ఆసక్తికర అంశం. పైగా భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇలాంటి వాటికి సంబంధించి గతంలో ఇచ్చిన తీర్పులను కూడా ఇక్కడ ప్రస్తావించాలి. "రుణ చెల్లింపుల అసమర్థత నేరం కాదు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. లోన్ రీపేమెంట్ విషయంలో రుణగ్రహీతలు ఆర్థికంగా సమర్థవంతంగా లేకపోయినట్లయితే ఇది కేవలం "సివిల్ మ్యాటర్" కిందకే వస్తుందని చెబుతూ..లోన్‌రీపేమెంట్ చేయలేని ఏదేని వ్యక్తిపై "క్రిమినల్ ఛార్జెస్" ఫ్రేమ్ చేయడానికి వీల్లేదని.,ఆ రుణగ్రహీత తాను రుణం పొందే సందర్భంలో ఒకవేళ ఉద్దేశ్యపూర్వకంగా ఏదైనా మోసపూరిత డాక్యుమెంట్లు సమర్పిస్తే తప్ప నేరస్తునిగా పరిగణించరాదని కూడా సుప్రీంకోర్టు స్పష్టం చేయడం విశేషం.

# నెరవేరుతున్న మధిర ప్రజల చిరకాల వాంఛ

**మధిర మే 4 ప్రభాతవార్త**

దశాబ్దాలుగా మధిర పట్టణ ప్రజలు కోరుకుంటున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ప్రారంభించారు. పట్టణంలోని వైయస్సార్ జంక్షన్ నుండి సుందరయ్య నగర్ ప్రాంతానికి వెళ్లే రహదారి ప్రాంతంలో ఈ పనులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. రూ 128 కోట్ల అంచనాతో చేపడుతున్న ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మధిర మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలను కలుపుతూ కాలువల తవ్వకాలను చేపట్టడంతో పాటు త్వరితగతిన పనులను పూర్తి చేయనున్నారు. పనుల ప్రారంభానికి ముందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు సంబంధించి మ్యాపు ను మున్సిపల్ కమిషనర్ అరగల సంపత్ కుమార్, డి నరేష్ రెడ్డి లతో పాటు అధికారులతో చర్చించిన ఆయన ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పనులను వేగవంతంగా నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఆయన మధిర పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రంగా హనుమంతరావు స్వగృహానికి వెళ్లి ఆయన తల్లిదండ్రులు రంగా వెంకటేశ్వరరావు సుగుణవతి లకు 65వవివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ విద్యుత్ శాఖ రెవెన్యూ శాఖ ఇరిగేషన్ శాఖ అధికారులతో మధిరలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిర్యాల రమణ గుప్తా లతో పాటు పలువురితో సమావేశమైన ఆయన ప్రభుత్వ సంక్షేమ పథకాల కు అర్హులైన పేదలందరికీ అందేదెందుకు గాను మార్గదర్శకాలు మేరకు చర్యలు చేపట్టాలని అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నాయకులు మల్లాది వాసు, పాటిబండ్ల సత్యంబాబు, దా రా బాలరాజు, కర్నాటి రామారావు, అద్దంకి రవి, వు తుంబక శ్రీకృష్ణ ప్రసాద్, మల్లాది హనుమంతరావు, మొండితోక సుధాకర్, మునుగోటి వెంకటేశ్వర్లు, ల తో పాటు పలువురు అధికారులు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



# అకాల వర్షాలతో ఆగం

**- ఇబ్బందులు పడుతున్న వరి రైతులు**

**- కల్లాల్లో తడిసిపోతున్న వడ్లు**

**- తేమశాతంతో వెనక్కి పంపిస్తున్న అధికారులు**

**- ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్న అన్నదాతలు**

**పాల్వంచ, మే 4 – ప్రభాతవార్త:**



అకాల వర్షాలతో ఆరుగాలం పండించిన పంట మొత్తం ఆగమాగమవుతోంది. ఎప్పుడు ఏ క్షణం ఏం జరుగుతుందో కూడా తెలియడం లేదు. ఎప్పుడు ఎండ వస్తుంది.. ఎప్పుడు మబ్బు పడుతుంది.. ఎప్పుడు వాన వస్తుందో కూడా తెలియడం లేదంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు. చేతికందిన పండి వర్షానికి తడిసి ముద్దవడంతో ఏం చేయాలో తెలియక రైతు కంట కన్నీరు పెట్టుకుంటున్నాడు. తీరా చేతికొచ్చిన పంట కోయించి ఇంటికి తీసుకొచ్చి అమ్ముకుందామని చూస్తే అధికారులు మాత్రం తేమ శాతం ఎక్కువగా ఉందని, 17 శాతం ఉంటే తీసుకుంటామని చెప్పడంతో మరలా వెనక్కి తీసుకొస్తున్నారు. కొంత మంది అక్కడే ఆరబోస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా రైతులు అక్కడే కాపలా కాయాల్సిన పరిస్థితి నెలకొంది. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా వసతులు లేకపోవడంతో మరింత ఇబ్బందులు పడుతున్నారు.

**- కల్లాల్లో తడిసిపోతున్న వడ్లు**

అప్పుడే కోయించిన వడ్లు కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే అధికారులు చెక్ చేసి తేమ శాతం ఎక్కువగా ఉందని చెప్తున్నారు. వెంటనే వెనక్కి పంపించడంతో మరలా ఆరబోయాల్సి వస్తోందని, అంతలో వర్షం వచ్చి తడిసిపోవడంతో మరలా తేమశాతం పెరిగిపోతోందని, ఇలా ఎన్ని రోజులు ఆరబోయాలో తెలియడం లేదంటూ మండల రైతులు ఆవేదన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో అసలు తేమ శాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతునానరు. ప్రైవేట్ వ్యాపారస్తులకు తేమ శాతంతో సంబంధం లేకుండా ఎలా కొనుగోలు చేస్తున్నారని... ప్రభుత్వం ఎందుకు కొనుగోలు చేయడం లేదంటూ రైతులు నిలదీస్తున్నారు.

**- ఇబ్బందులు పడుతున్న వరి రైతులు**

పాల్వంచ మండలంలో అకాల వర్షాలతో వరి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పాల్వంచ మండలం కేశవాపురం, పాత సూరారం, కొత్త సూరారం, బసవతారక కాలనీ, సోములగూడెం రైతులకు సోములగూడెం కేంద్రంగా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అయితే అకాల వర్షాలతో పంటను ఆరబోసుకునే వీలు లేదని రైతులు చెప్తున్నారు. రాత్రి వేళల్లో వర్షాలు వస్తే ఎలా అని అక్కడే రాత్రి సమయంలో కూడా ఉండాల్సి వస్తోందని, రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి తేమశాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

## ఆర్టీసీ బస్సు కారు ఎదురెదురుగా ఢీ..

**- ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు..**

**- మృతుడు మధిర మండలం వాసిగా గుర్తింపు**







**చింతకాని ప్రభాత వార్త మే 4 :**

ఆర్టీసీ బస్సు కారు ఎదురుగా ఢీకొని ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటనమండల పరిధిలో తిరుమలపురం సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మధిర మండలం ములుగుమాడు గ్రామానికి చెందిన వసుపులేటి వెంకట సాయి బ్రహ్మం అనే వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తితో పాటు కారులో ఉన్న ఏపూరి శబరీష్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వీరు ఖమ్మం నుండి మధిర వెళుచుండగా అతివేగంతో వచ్చి బస్సును డీ కొట్టారని స్థానికులు తెలిపారు. బస్సుని ఢీకొట్టడంతో బస్సు కూడా దగ్గర్లో ఉన్న బావి అంచుల దగ్గరికి వెళ్లి ఆగిపోవడంతో ప్రమాదం తప్పిందని అన్నారు. లేకపోతే బస్సులో ఉన్న వారందరూ కూడా చనిపోవడం జరిగేదే అని అమి భయభ్రాంతులకు గురయ్యారని వారు అన్నారు. గాయలపాయలైన వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ ఘటన పై చింతకాని ఎస్ఐ షేక్ నాగులమీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గంజాయి ముఠా గుట్టు రట్టు చేసిన ట్రైనీ ఐపీఎస్

**- రెండు లక్షల విలువైన గంజాయి స్వాధీనం**

**- ఇరువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**- 12 మందిపై కేసు నమోదు**

**మధిర మే 4 ప్రభాతవార్త :**



చాటుమాటుగా గంజాయిని విక్రయిస్తూ యువతను మత్తుకు బానిసలను చేస్తున్న ముఠాగుట్టును ట్రైనీ ఐపీఎస్ అధికారి రిత్విక్ సాయి రట్టు చేశారు. ఇందుకు సంబంధించి సుమారు రెండు లక్షల విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకొని ముఠాలోని ఇరువురిని అదుపులోకి తీసుకున్నట్లు రిత్విక్ సాయి వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించి వివరాలు తెలిపారు. మధిర పట్టణానికి చెందిన మర్రి సుదీప్, తమ్మిశెట్టి ఏసుబాబు అనే ఇరువురు ఒరిస్సా రాష్ట్రం పుష్పలంక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు ప్రాంతాలలో అక్కడ సాగు చేస్తున్న గంజాయిని ఆ ప్రాంతానికి చెందిన హౌసా మధు అనే వ్యక్తి ద్వారా కొనుగోలు చేసి మధిరకు తీసుకువచ్చి స్థానికంగా విక్రయాలు చేస్తున్నట్లు తెలిపారు. వీరు ఆదివారం వీరి యొక్క ద్విచక్ర వాహనంపై గంజాయిని తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో మధిర మండలం ఆత్కూరు గ్రామం శివారులో మాటు వేసి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ హెచ్ ఓ రిత్విక్ సాయి తెలిపారు. వారి వద్ద తనిఖీ చేయగా సుమారు 3.98 కిలోగ్రాముల గంజాయి లభ్యమైనట్లు ఆయన తెలిపారు. గంజాయితోపాటు ద్విచక్ర వాహనాన్ని సెల్ఫోన్లను రూ.4వేల నగదును వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు ఇన్స్టాగ్రామ్ యాప్ ద్వారా గంజాయి కొనుగోలు అమ్మకాల ప్రక్రియను కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. వీరి ముగ్గురితో పాటు మధిర ప్రాంతానికి చెందిన 9 మంది గంజాయి సేవించేందుకుగాను కొనుగోలు చేస్తున్న వారిపై నిందితులు ఇచ్చిన సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ హెచ్ ఓ రిత్విక్ సాయి తెలిపారు. మధిర ప్రాంతంలో గత కొంతకాలం గా గుట్టు చప్పుడు కాకుండా కొనసాగిస్తున్న గంజాయి విక్రయాలపై కొరడా ఝులిపిస్తున్నామని, గంజాయి విక్రయాలు చేస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొంతకాలంగా స్తబ్దతగా ఉన్న నిందితులు తిరిగి ఈ ప్రక్రియను ఇన్స్టాగ్రామ్ యాప్ ద్వారా కొనసాగిస్తుండడంతో పూర్తిస్థాయి సమాచారంతో మధిరకు గంజాయిని తీసుకువస్తున్న నిందితులపై నిఘా ఉంచి అదుపులోకి తీసుకున్నట్లు రిత్విక్ సాయి తెలిపారు. మధిర పట్టణంలో గంజాయి విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించినామని, అంతర్రాష్ట్ర సరిహద్దుగా గల ఈ ప్రాంతంలో నిందితులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని తీసుకువస్తున్నారని ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఉజ్వలమైన భవిష్యత్తును లక్ష్యంగా ఎంచుకొని ముందుకు సాగాలని ఆయన కోరారు. గంజాయి కి సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే తమకు తెలియపరచాలని, తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న.. మూడు లారీలు, మూడు ఎస్కార్ట్ కార్లు స్వాధీనం

**- ఏడుగురుపై కేసు నమోదు**

**మధిర మే 4 ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు లారీలను వీటికి ఎస్కార్ట్ గా వస్తున్న మూడు కార్లను అదుపులోకి తీసుకున్నట్లు మధిర టౌన్ ఎస్ హెచ్ ఓ ట్రైని ఐపీఎస్ రిత్విక్ సాయి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందిగామ ప్రాంతం నుండి లారీలలో ఇసుకను మధిర పట్టణం మీదుగా తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు మధిర శివారు మడుపల్లి రోడ్డు వద్ద కాపు కాసి వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో ఇసుకలోడుతో వస్తున్న లారీలను ఆపి పరిశీలించగా, అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు. సదరు లారీలకు సంబంధించి ఒక్కొక్క లారీకి ఒక్కొక్క కారులో ఎస్కార్ట్ గా అక్రమ దందా కొనసాగిస్తున్న వ్యక్తులు వాహనాలను వీల్స్ ఐ అనే ఆప్ ద్వారా పర్యవేక్షిస్తూ ఈ కార్యకలాపాల నిర్వహిస్తున్నట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు. మూడు లారీలతో పాటు ఎస్కార్ట్ గా ఉన్న మూడు కారులను, సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు, మొత్తం ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ హెచ్ ఓ రిత్విక్ సాయి తెలిపారు. నిందితులు ఖమ్మం భద్రాచలం ప్రాంతానికి చెందినవారుగా, వాహనాల డ్రైవర్లు ఆంధ్ర ప్రాంతానికి చెందినవారుగా తెలిపిన ఆయన కేసుకు సంబంధించి లోతైన దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## నేరాలు-దారుణాలు

## పిడుగు పడి మహిళ మృతి

**ఎర్రుపాలెం మే 4 ప్రభాతవార్త:**



ఎర్రుపాలెం మండల పరిధిలోని చెప్పకట్లపాలెం గ్రామంలో పిడుగుపాటుకు గురై ఒక మహిళ మృతి చెందింది. తలపురెడ్డి రాధమ్మ(58) పశువులను మేతకు తోలు కెళ్ళి న మహిళ పిడుగుపాటుకు గురై మహిళ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**మధిర మే 4 ప్రభాతవార్త :**

ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని టాటా ఎస్ వాహనం ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం వేకువజామున దెందుకూరు ఆర్ఓబి పై జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన మట్టకొంజ సతీష్ (21 ) ఇతను మధిర పట్టణంలో ని ఒ ఫర్నిచర్ షాప్ లో పనిచేస్తున్నాడు. ఇతను మధిర నుండి తన ద్విచక్ర వాహనంపై కు వెళ్తుండగా దెందుకూరు ఆర్ఓబి ప్రాంతంలో వేగంగా వచ్చిన టాటా ఏసీ వాహనం ఇతని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలతో రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు స్థానిక ఆర్కే ఫౌండేషన్ వారికి సమాచారం అందించడంతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు ఫౌండేషన్ సభ్యులు రామకృష్ణ సహాయంతో మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి తెలిపారు.

## బొలేరో వాహనం-కారు ఢీ

**అశ్వారావుపేట రూరల్, మే 4 ప్రభాతవార్త:**



బొలేరో వాహనం కారు ఢీ కొన్న సంఘటన ఒకరికి గాయాలైన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. అశ్వారావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్ కారు నారంవారిగూడెం కాలనీ సమయంలో ఎదురుగా వస్తున్న బొలేరో వాహనంలు అదుపుతప్పి పరస్పరం ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో బెలూన్లు బయటపడటంతో సంకా ప్రసాద్ స్వల్పగాయాలతో బయటపడ్డారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

# బొగ్గు లారీ బోల్తా

**మణుగూరు, ప్రభాతవార్త, మే 04 :**

మణుగూరు మండలం రామానుజవరం గ్రామం వద్ద ఆదివారం బొగ్గు లారీ బోల్తా పడింది. మణుగూరు ఏరియా నుంచి బీటీపీఎస్‌కు వెళ్తున్న బొగ్గు లారీ రామానుజవరం గ్రామం వద్ద గేదెలు అడ్డు రావడంతో డ్రైవర్ తప్పించే క్రమంలో అదుపు తప్పి పక్కకు దూసుకెళ్లి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-మరుపురాని క్షణాలు తిరిగిరాని జ్ఞాపకాలు**

**-21 ఏళ్ల తర్వాత కలిసిన మిత్రబృందం**



బూర్గంపహాడ్ ,మే 5, ప్రభాతవార్త: బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని గవర్నమెంట్ హై స్కూల్ నందు 2003-2004 లో పదవ తరగతి పూర్తిచేసుకుని 21 సంవత్సరాల తర్వాత తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకునేందుకుగాను ఆదివారం పాములేరులో స్నేహితుల నడుమ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో కొందరు మిత్రులు ఆర్గనైజర్లుగా ఏర్పడి ఆనాటి చిన్ననాటి మిత్రులందరినీ ఏకం చేస్తూ సోషల్ మీడియాలో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేశారు. తద్వారా తమ స్నేహితులందరినీ ఏకం చేసారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యులను చేస్తూ ముందుకు సాగారు. అనంతరం ఒకే చోట అందరూ కలిసి ఆత్మీయ పలకరింపులతో చిన్ననాటి జ్ఞాపకాలను,మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం వారితో చదువుకున్నటువంటి కొంతమంది మిత్రులు అకాల మరణం చెందారని తెలుసుకొని దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.ఇటువంటి ఆత్మీయ కలయిక ప్రతి ఏటా కొనసాగాలని తీర్మానించడం జరిగింది.పరిస్థితుల రీత్యా కష్టాల్లో ఉన్న స్నేహితులకు అండగా ఉండాలని,అట్టి ప్రణాళిక కొనసాగాలని నిర్ణయం తీసుకున్నారు.అనంతరం ఆట పాటలతో నృత్యాలు చేస్తూ ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంతోషంగా సెలబ్రేషన్ జరుపుకున్నారు.మరళా ప్రతి ఏటా కలుసుకుంటూ.. సిల్వర్ జూబ్లీ కూడా ఘనంగా నిర్వహించే ప్రయత్నం చేయాలంటూ ఒకరితో ఒకరు సంభాషణ జరుపుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

# సిల్వర్ జూబ్లీ వేడుకలు

**-పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక**

**-1999 - 2000 టెన్త్ బ్యాచ్**

**-నాగినేని ప్రోలు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు**

బూర్గంపహాడ్ ,మే 5,ప్రభాతవార్త: బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1999 2000 బ్యాచ్ కు సంబంధించి సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికతో తమకు అప్పుడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులతో కలిసి తమ పాత జ్ఞాపకాలను పంచుకునేందుకు పాల్వంచ లోని పెద్దమ్మ తల్లి గుడి వద్ద వేదికగా మారింది. ఈ తరుణంలో తమ స్నేహితులు తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులతో కలిసి ఆనాటి జ్ఞాపకాలను మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు ఒకరినొకరు ఆప్యాయంగా తలకరించుకున్నారు .ఎన్నో ఏళ్ల తర్వాత కలవడంతో ప్రతి ఒక్కరి ముఖంలోనూ చిరునవ్వుతో కూడిన ఆనందం వెల్లబికింది. ఆనాడు తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు సరిగ్గా చదవని సమయంలో వారిచ్చిన పనిష్మెంట్లు గుర్తుతెచ్చుకుంటూ వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ క్షణంలో ఉపాధ్యాయులకు తెలియని గర్వం వారిలో కనిపించటం చదువు చెప్పిన విద్యార్థులు నేడు ఒక ఉన్నత స్థానంలో ఉండడంతో వారు గర్వంగా ఫీల్ అయ్యారు. ఒకరికి ఒకరు స్వీట్లు మిఠాయిలు తినిపించుకుంటూ ఆనందంగా గడిపారు. తాము పదవ తరగతి పూర్తి చేసి అప్పుడే పాతిక సంవత్సరాలు అయ్యిందా అని ఒక ఇంత ఆశ్చర్యానికి లోనై సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.



# రోగుల ప్రాణాలతో చెలగాటమాడే ఆసుపత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకురాలు కె.కల్పన**






భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : కాలం చెల్లిన మందులు అర్హత లేని డాక్టర్లు వసతులు లేని హాస్పిటల్లో వైద్యం పేరుతో రోగుల ప్రాణాలు తీస్తున్న హాస్పిటల్ పై ప్రభుత్వం నిఘా పెట్టాలని, అట్టి యాజమాన్యంపై, వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు కెచ్చెల కల్పన ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది.సత్తుపల్లిలోని ఎస్ వి సి ప్రైవేటు ఆసుపత్రిలో చింతలపూడి మండలం కోటపాడు గ్రామానికి చెందిన పామూర్తి జోత్స్నా అనే వివాహిత మహిళ చేరగా ఆపరేషన్ అనంతరం మరణించిందని, దాంతో బంధువులు ఆందోళనతో విషయం బయటపడిందని, ఈ విషయంపై స్పందించిన సత్తుపల్లి డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సీతారాం సంబంధిత హాస్పిటల్ సందర్శించి పరిశీలించగా కాలం తీరిన మందులు వాడినట్లు, అర్హత లేని ఎంబిబిఎస్ డాక్టర్ సరికొండ హర్షిత్ ఆపరేషన్ చేయడం వల్ల, సరైన వసతులు లేవని డిఎంఎస్ఓ ప్రకటించారని, ఇలాంటి పరిస్థితులు భద్రాచలంతో సహా జిల్లాలో జరుగుతున్నందున ప్రభుత్వం నిఘా పెట్టి రోగుల ప్రాణాలను కాపాడాలని కోరారు. చనిపోయిన మహిళ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన చేపడుతామని పేర్కొన్నారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీబంగారు ముత్యాలమ్మతల్లి ఆలయ ప్రతిష్ట

**-పాల్గొన్న ఎమ్మెల్యే డా.తెల్లం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం పెద్దనల్లబల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ బంగారు ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. అనేకమంది భక్తులు ఆలయ ప్రతిష్టకు హాజరై అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. మహోత్సవానికి ముఖ్య అతిథిగా భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు హాజరై ప్రత్యేక పూజ నిర్వహించారు. దేవస్థానంకు చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులకు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం శాలువాతో సత్కరించారు. దేవాలయ విశిష్టత, గుడి సాంప్రదాయాలను ఎమ్మెల్యేకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.








# కొమ్మనాపల్లికు ఘన సన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భద్రాచలం శ్రీ సాయిబాబా ఆలయానికి నూతన చైర్మన్ గా కొమ్మనాపల్లి ఆదినారాయణ బాధ్యతలు స్వీకరించినందుకు బీసీ ఐక్యవేదిక చైర్మన్ బొలిశెట్టి రంగారావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు.బీసీ ఐక్యవేదిక నాయకులు తమ్మళ్ల వెంకటేశ్వరరావు, తాళ్ల రవికుమార్, బండారు నాగేశ్వరరావు,ఆకోజు సునీల్, అను గోజు నరసింహచారి, కోపనాతి శాంతారావు, మేకల మల్లు యాదవ్, అనుముల గంగాధర్, బాలకృష్ణ, తిరుక్కోవలూరి పున్నయ్య, రామచంద్ర రావు,పసుపులేటి బాబు, నిర్మలానందం, శ్రీనివాసరావు, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ముళ్ళపూడి బుల్‌రాజ్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ముళ్ళపూడి బుల్ రాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా ఆదివారం అతని దశదినకర్మలు జరగగా భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పాల్గొని బుల్‌రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నకిరేకల్ లో ఉచిత క్రికెట్ క్యాంప్

ప్రభాతవార్త నకిరేకల్ మే 4 నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని మినీ స్టేడియంలో ఈ నెల ఆరవ తారీకు,ఏడవ తారీకు,తేదీల్లో ఉచిత క్రికెట్ క్యాప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ అమీ ను ఉద్దీన్, క్రికెట్ కోచ్ కారంపూడి సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ క్యాంప్ ఆఫీసుకు 8 ఏళ్ల నుంచి 19 సంవత్సరాల వయసు గలవారు అర్హులన్నారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# సీనియర్ న్యాయవాది మృతికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సంతాపం

**కొత్తగూడెం లీగల్, మే 4 - ప్రభాతవార్త:**

సీనియర్ న్యాయవాది ఆళ్ల గురు ప్రసాద్ రావు మృతి పట్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సంతాపం తెలిపారు. ఆయన భౌతికకాయాన్ని ఆదివారం సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, పోసాని రాధాకృష్ణమూర్తి, సింగరేణి కాలరీస్ లీగల్ అడ్వైజర్ వెల్లంకి వెంకటేశ్వరరావు, చంద్ర నాగేంద్రబాబు, న్యాయవాదుల గుమస్తాలు కె.వెంకటేశ్వరరావు, రాజేష్‌లు తదితరులు పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాది ఆళ్ల గురు ప్రసాద్ రావు సేవలను వారు స్మరించుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# అర్హత ఉన్న ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**- అనర్హులకే ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు**

**- ఇది అధికారుల లోపమా ఎమ్మెల్యే ఆదేశాలతోనే కార్యకర్తలకే ఇండ్ల మంజురా**

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య**

**ఆళ్లపల్లి మే 04 ప్రభాతవార్త:**



అర్హత ఉన్న నిరుపేదలకు భూమి ఉండి గడ్డిఇల్లు రేకుల ఇల్లు ఉన్నటువంటి వారికి ఎల్ వన్ లో మొదట విడుతగా ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ అవి బెఖాతార్ చేసి తుంగలో తొక్కి పార్టీ కార్యకర్తలకు ఇండ్లు మంజూరు చేయడ మేమిటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసుఎల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో మర్కోడు గ్రామంలో మాజీ ఎంపిటిటీసి కొమరం హనుమంతు ఆధ్వర్యంలో ఆదివారం వారు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మంజూరు ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం ఎల్ 1ఎల్ 2 ఎల్ 3 విధాలుగా ఏర్పాటు చేసి ఎల్ వన్ లో భూమి ఉండి పూరిగుడిచే రేకులతో ఉన్న వారికే దారిద్య రేఖకు దిగువ ఉన్నటువంటి వారికి ఇంద్ర మైండ్ మంజూరు చేయాలని శప్రభుత్వం నిర్ణయించినప్పటికీ ఆ ఆదేశాలు బేఖాతార్ చేసి అధికారుల లోపమా లేదా స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలతోనే కార్యకర్తలకు ఇండ్లు మంజూరు చేయడమేమిటని అన్నారు .ఆళ్లపల్లి పంచాయతీలోని ఐదుగురికే ఇండ్లు కేటాయించారని ఇది చాలా బాధాకరమని తక్షణమే అవి రద్దుచేసి అర్హులైన నిరుపేదలకు ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆళ్లపల్లి మండలంలో ఉన్న గ్రామాలలో రావాల్సిన ఇంద్రమ్మ ఇండ్లు కేటాయించాలని అనర్హులకు కాకుండా అర్హులైన నిరుపేదలకు ఇంద్రమ్మ ఇండ్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కొమరం హనుమంతు ఎస్కే రహీం రమేష్ రేసు వెంకన్న తాళ్లపల్లి శ్రీను బత్తిని శ్రీను కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# అపరేషన్ కగార్ పేరుతో.. ఆదివాసీ గుడాలను తగలబెడుతున్నది..

## కాల్పులు విరమించి.. చర్చలు జరపండి.. ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్..

***జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:***

గత కొంత కాలం నుండి అపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులతో పాటు ఆదివాసీ ప్రజలను మభ్యపెట్టి వారి గుడాలను తగలపెట్టి, వారిని హతమారుస్తున్నారని, అపరేషన్ కగార్ పేరుతో అడవంతా పోలీసు క్యాంపులతో నిండిపోయిందని, వేలాది మంది పారామిలటరీ బలగాలు, గ్రేహాండ్స్ దళాలతో అడవి అణువణువును శోదిస్తుందని ఆలయ పౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ రజతోత్సవ సభలో లక్షలాది మంది ప్రజల సాక్షిగా వేదికపై నుండి పిలుపునివ్వడంతో రాజకీయవర్గాల్లోను ఒక కదలిక ప్రారంభమైందని, కేంద్ర మాత్రం మావోయిస్టు నిర్మూలనే కాదు.. అడవిలో మానవ మాత్రుడు ఉండకూడదనే ధ్యేయంతోనే ముందుకు సాగుతున్నట్టుగా స్పష్టంగా తెలుస్తుందన్నారు. మావోయిస్టులు ఈ భారతావని బిడ్డలే.. మన సోదరి, సోదరులే. ప్రభుత్వాలకు, వాళ్లకు మనకు మధ్య ఉన్నది కేవలం సిద్దాంత వైరుధ్యమే.. అది శాంతి భద్రతల సమస్య కాదని, ఒక రాజకీయ ఉద్యమం దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ వివక్షే దానికి కారణమన్నారు. భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల అమలు కోసం ఒక వర్గం చెందిన నేతలు సాయుధ పోరాటం చేస్తుంది. బిర్సా ముండా, కొమురంభీంల ఆశయాల ప్రతిరూపమే నూతన ప్రజాస్వామిక విప్లవం. దండకారణ్యం గర్భంలో దాగిన లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద కోసం దశాబ్దాల కిందటనే మైనింగ్ మొదలైన దండకారణ్యమంతటికి విస్తరించలేదని, అందుకు ప్రధాన కారణం దండకారుణ్యాన్ని పొదివి పట్టుకున్న ఆదివాసీలు. ఆ ఆడబిడ్డలకు అలంబనగా నిలుస్తున్న మావోయిస్టులన్నారు. ఖనిజ సంపద దోపిడికి ఏ అడ్డులేకుండా చేసుకునేందుకు కార్పోరేట్ శక్తులు, వాటి అడుగులకు మడుగులొత్తుతున్న కేంద్ర ప్రభుత్వ పాలకులు ఆ ఆదివాసీలు, మావోయిస్టుల ఏరివేతకు కుట్రపూరిత ప్రణాళికలు సైతం దశాబ్దాల కిందటే తెరలేపాయన్నారు. కాంగ్రెస్ హాయాంలో 90వ దశకంలో జన జాగరణ్



పేరిట మొదలైన ఊచకోత, ఆ తర్వాత 2005లో సల్వాజుడుంగా రూపాంతరం చెందిందన్నారు. అపరేషన్ కగార్ పేరిట కేనరద ఏకంగా అంతిమయుద్ధం ప్రకటించిందని ఆలయ ఫౌండేషన్ గాదె గుణసాగర్ తెలిపారు. రూపమేదైన వాటి లక్ష్యం ఒకటేనని, మైనింగ్ విస్తరింత.. అడవి పొత్తిళ్ల నుండి ఆదివాసీల తరిమివేత, మావోయిస్టుల ఏరివేత, ఇప్పుడు విశ్వరూపం దాల్చిందన్నారు. కార్పోరేట్ శక్తుల కోసం సాగిస్తున్న అపరేషన్ కగార్‌ను ఆపాలని, శాంతిచర్చలకు తాము సిద్దమని మావోయిస్టులు ఇపనపటికే పలుమార్లు ప్రకటించారని ఆయన గుర్తు చేసారు. ఆ శాంతి కోసం దేశ మేధావివర్గం సైతం గళం విప్పుతున్నదన్నారు. తాజాగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి సభలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రకటనతో రాజకీయ వర్గాల్లోను కదలిక వచ్చిందన్నారు. అయినప్పటికి కేంద్రం మాత్రం శాంతి చర్చల ఊసే ఎత్తడం లేదనాననరు. ఈ నేపథ్యంలోనే దండకారణ్యంలో శాంతి కోసం ఇప్పుడు పౌరసమాజం కూడా డిమాండ్ చేయాలని ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ పేర్కొన్నారు. ఆదివాసీ అంతం, మావోయిస్టుల ఏరివేత అనంతరం దండకారణ్యంలో ప్రకృతి వినాశనమేనన్నారు. భూగర్భజలాల పెంపులోను ఈ పర్వతశ్రేణులే కీలకమన్నారు. లక్షల ఏండ్ల పర్యావరణ సమతుల్యతకు కేంద్రం. మరి ఖనిజ వనరుల కోసం అడవిని నరికేసి, పర్వతాలను పిప్పిచేశాక మిగిలేదేంటని ఆయన ప్రశ్నించారు. అమెజాన్ అడవిని నాశనం చేసుకుని నేడు తీవ్ర కరువు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న బ్రెజిల్ దేశం మనందరికి ఓ సజీవ సాక్షంగా ఉందన్నారు. కరువు కాటకాలతో అల్లాడుతున్న ఆఫ్రికా ఖండంలో ఒక్కొక్క దేశం చరినరత చెప్తున్న సత్యం. మన దేశ నడిబొడ్డులో ఆ వినాశనం ఇప్పటికే మొదలైందన్నారు. అది క్రమంగా విశ్వరూపం దాల్చుతుందని, ఇప్పుడు శాంతి కోసమే కాదు.. భవిష్యత్తు తరాల భద్రత కోసం గళం విప్పాలన్నారు. అడవిని, ఆ అడవిని వెన్నంటి కాపాడుతున్న అడవిబిడ్డల పోరాటానికి బాసటగా నిలవాలని గుణసాగర్ ప్రకటనలో పిలుపునిచ్చారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# కార్మిక హక్కుల రక్షణకై మే 20న సమ్మెకు సన్నద్ధం కావాలి....

**- నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**

**- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం. భూపాల్**

**కొత్తగూడెం, మే 4 - ప్రభాతవార్త:**



కార్మిక హక్కుల రక్షణకై భారతదేశ కార్మిక వర్గం ఉద్యమించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం .భూపాల్ పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ట్రేడ్ యూనియన్ శిక్షణా తరగతులు ప్రారంభం సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ... మే20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సకల కార్మికులు భారత దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు సన్నద్ధం అవుతున్నారని తెలిపారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నూతన కార్మిక కోడ్ ల పేరుతో నాలుగు కోడ్‌లను తీసుకోవచ్చి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం, కార్మికులను టార్గెట్ చేస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకున్న పద్ధతులకి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కార్మికులకు సమ్మె చేసే హక్కును, ప్రశ్నించే హక్కును, ఉద్యోగ భద్రత హక్కులను, జీతాలు పెంచే ఉన్న హక్కులను, యూనియన్స్ పెట్టుకొనే హక్కులను అన్నివిధాలుగా కార్మికులు తీవ్రంగా నష్ట పరిచే కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం విధానాలను వ్యతిరేకించాలని జరుగుతున్న ఈ సమ్మె ను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం భూపాల్ కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మిక హక్కుల రక్షణ కోసం, ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజాస్వామ్య హక్కులను కాపాడుట కోసం, జరుగుతున్న మే 20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో ప్రతి ఒక్కరూ పాల్గొనేలా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, సిఐటియు నాయకులు రాజారావు, వై వెంకటేశ్వరరావు, అబ్బాస్, గుగులోత్ సక్రం, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ మహర్షి జయంతి

**కొత్తగూడెం టౌన్, మే 4 - ప్రభాతవార్త:**

శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో విజయవంతంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు గుంటి మల్లేష్, సగర రాష్ట్ర నాయకులు గుంటి శ్రీనివాస్, గుంటి కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిశెట్టి బిక్షపతి గాండ్ల సురేష్ చాత్రి అశోక్ వీర గంటి ప్రభాకర్ గుంటి కుమారస్వామి గుంటి నవీన్ అనిశెట్టి సతీష్ కుమార్ గుంటి రాజయ్య గుంటి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.



# బోనమెత్తిన మహిళ లోకం

- అమ్మవారికి పెద్ద ఎత్తున మొక్కులు చెల్లింపు
- పోకల గూడెంలో పండగ వాతావరణం

చంద్రుగొండ ప్రభాతవార్త :





చంద్రుగొండ మండలం పోకల గూడెం గ్రామంలో గత మూడు రోజుల నుండి జరుగుతున్న పూజ కార్యక్రమాలలో ఆదివారం గ్రామంలోని అమ్మ వారికి బోనాలు సమర్పించేందుకు గ్రామంలోని ఏ వీధిలో చూసిన బోనమెత్తుకొని మహిళలు అమ్మవారికి మొక్కులు తీర్చుకునేందుకు బయలుదేరడంతో గ్రామంలో పండగ వాతావరణం ఏర్పడింది పోకలగూడెం లో ముత్యాలమ్మ తల్లి, బొడ్రాయి, పోతురాజు లను ప్రతిష్టించి మూడు సంవత్సరాలు అయినా సందర్భంగా ముత్యాలమ్మ కొలుపులు నిర్వహించారు.. మూడురోజులు పాటు కొనసాగిన ఈకార్యక్రమం లో మొదటిరోజు అమ్మ వారి దేవాలయాలకు తొర్ల పాకు అలంకరణ చేసి, అభిషేకాలు నిర్వహించి, గ్రామ సేవ చేశారు. బొడ్రాయి, పోతురాజులకు నూతన వస్త్ర అలంకరణ చేసి, హోమం ప్రత్యేక పూజలు చేశారు. రెండవరోజు గ్రామం లోని ప్రతి ఇంటి నుంచి మహిళా లు ఇంటికొక్క బిందె నీళ్ళు తెచ్చి జలాభి షేకం చేసి, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామం అష్టదిగ్బంధనం చేసి, గ్రామ పొలిమేర లలో ప్రత్యేక పూజలు చేసి, బలిహరణ కార్యక్రమం నిర్వహించి పాడి పంట చల్లగా ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. మూడవ రోజు ఆదివారం గ్రామం లోని మహిళలు పెద్ద ఎత్తున మేళా తాళ్లతో బోనం కుండలు నెత్తిన పెట్టుకొని, పూనకాలతో బోనాలు సమర్పించి, కొబ్బరికాయ లు కొట్టి, వేటలు, కోళ్ల కోసి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామం అంతా చుట్టాలు, బంధువులతో సందడి గా మారింది. ఈ కార్యక్రమం లో ఆలయ చేర్మెన్ మేడిబోయిన లక్ష్మణ్ , సెక్రటరీ సోమ్లా నాయక్, గుగులోత్ బాబు, చెందర్, నాగేష్, సైదులు, నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

- నకిరేకంటి నాగేశ్వరరావు

ములకలపల్లి మే 4,ప్రభాతవార్త :



అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. ఆదివారం కమలాపురం గ్రామంలో రైతులు ఆరబెట్టినా ధాన్యం కుప్పలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా... సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ అనుబంధ రైతు సంఘం జిల్లా నాయకుడు నకిరేకంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పండించిన పంటలను మద్దతు ధర తో సకాలంలో కొనుగోలు చేయకపోవడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. రైతు రాజ్యం, రైతు ప్రభుత్వం అని చెపుతున్న పాలకులు రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించడం దారుణం అని అన్నారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరతో పాటు తేమ శాతం,ఇతర షరతులు లేకుండా బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతి గ్రామానికి ధాన్యం గోడౌన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి సవళ్ల శివ రైతులు నకిరెకంటి ప్రసాద్,కుక్కమూడి రాములు, బైటి భద్రయ్య, నరేందర్, కొట్టే బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న వాళ్ళకి ఇందిరమ్మ ఇండ్లు రావడం లేదు

- అఖిలపక్ష నాయకులు డిమాండ్

ములకలపల్లి మే 4, ప్రభాతవార్త :



అధికార పార్టీ నేతలు సూచించిన వాళ్ళకి తప్ప అర్హత ఉన్న వాళ్ళకి ఇందిరమ్మ ఇండ్లు రావడం లేదని అఖిలపక్ష నాయకులు ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో నిర్వహించిన అ ఖిలపక్ష పార్టీల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇండ్లు విషయం లో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి శుద్ధి లేదన్నారు.ఏకపక్షంగా కమిటీ లు వేసి వాళ్ళకు అనుకూలంగా ఉన్న వారికి ఇండ్లు ఇస్తున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పార్టీలకు అతీతంగా ఇండ్లు మంజూరయ్యాని గుర్తుచేశారు. మూడు వందలకు పైగా ఉన్న కుటుంబాలు ఉన్న పంచాయతీ కి కేవలం పద్దెనిమిది ఇండ్లు ఇవ్వడం అన్యాయమని, అర్హులందరికీ ఇండ్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మండలంలోని కొన్ని పంచాయతీలలో అధికార పార్టీ లీడర్లు ఇండ్లు మంజూరుకు పైసలు సైతం వసూలు చేస్తున్నట్లు వారు ఆరోపించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గోగ్గల ఆదినారాయణ కుంజా రామ్మూర్తి దిశిలీ (లీలి) నకిరెకంటి నాగేశ్వరరావు సిపిఎంఎల్ గ్రామ కార్యదర్శి జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొల్ల వీరభద్రం గ్రామ కమిటీ కార్యకర్త సున్నం వీరభద్రం తదితరులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# రైతులు లబ్ధి పొందాలంటే రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి

- ఏఓ ఎండి. తాజుద్దీన్ వెల్లడి

తల్లాడ, మే 04, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు లబ్ధి పొందాలంటే ఫార్మర్స్ రిజిస్ట్రీ పోర్టల్లో 11 అంకెల గుర్తింపు సంఖ్య తప్పనిసరి ఏఓ ఎండి. తాజుద్దీన్ ఒక ప్రకటనలో రైతులకు విజ్ఞప్తిచేశారు. , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు భూ భారతి పోర్టల్‌లో భూమి ఉన్న ప్రతి రైతు వారి ఆధార్‌కార్డు, పట్టాదార్ పాస్‌పుస్తకం, ఆధార్ లింక్ అయిన ఫోన్‌తో మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారి లను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో రైతు గుర్తింపు సంఖ్య కొరకు నమోదు చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పీఎం కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ భీమా, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, భారత ఆహార భద్రత మిషన్ ఇలాంటి మరెన్నో పథకాలు రైతులకు అందాలంటే రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని తెలిపారు. రైతులు మీ ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్‌పుస్తకం, ఆధార్ లింక్ ఫోన్ నెంబర్‌తో ఏఈఓలను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని ఏఓ తెలిపారు.




# ఘనంగా సర్దార్ జలగం వెంగళరావు 103 జయంతి వేడుకలు



పాల్వంచ టౌన్, మే 4 - ప్రభాతవార్త:

పాల్వంచ జలగం యువసేన ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర మంత్రి వర్యులు దివంగత సర్దార్ జలగం వెంగళరావు 103వ జయంతి వేడుకలను స్థానిక పూర్ణ టీ స్టాల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి జలగం వెంగళరావు చేసిన కృషి ఎంతో గొప్పదని, కేంద్ర మంత్రిగా ఆయన చేసిన సేవలు అనిర్వచనీయమని, ఉమ్మడి ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ఆయన సొంతం అని అన్నారు. జిల్లాకు సింగరేణి, నవభారత్, స్పాంజ్ ఐరన్, ఐటిసి, హెవీ వాటర్ ప్లాంట్ వంటి ఎన్నో పరిశ్రమలను తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు కల్పించారని, ఎన్నో ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగానికి ఊపిరిపోశారని, కిన్నెరసాని వంటి ప్రాజెక్టుల ద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. ఆయన సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఆ మహానుభావుని చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించి భవిష్యత్ తరాలను అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ జిల్లా అధ్యక్షులు మంజూర్, జమ్ముల సీతారాం రెడ్డి, కేశులాల్ నాయక్, శ్రీపాద సత్యనారాయణ, బొల్లం భాస్కర్, భాస్కర్ రావు, టైగర్ దుర్గాప్రసాద్ , సమ్మిరెడ్డి జనార్ధన్ రెడ్డి, కొండపల్లి సీతారామయ్య, అప్పల నాయుడు, కేసరి రవీందర్, మురళీకృష్ణ, బిల్లా సుజిత్, సురేష్ నాయక్, సుధాకర్, పరమేష్ పెద్దిరాజు గణేష్, సమ్మయ్య, చంద్రశేఖర్ రెడ్డి, తాజుద్దీన్, గణేష్ మహేశ్వరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చేకూరి కాశయ్య కాంస్య విగ్రహానికి నివాళులర్పించిన కొత్వాల



పాల్వంచ టౌన్, మే 4 - ప్రభాతవార్త:

కొత్తగూడెం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దివంగత చేకూరి కాశయ్య నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నివాళులర్పించారు. ఆదివారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఏర్పాటు చేసిన చేకూరి విగ్రహానికి కొత్వాల పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా అభివృద్ధికి చేకూరి చేసిన సేవలను కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచలో రక్తదాన శిబిరం విజయవంతం...

## - ఆశ్రయ సేవా సొసైటీ సేవలు అభినందనీయం...

**చింతకాని ప్రభాతవార్త మే 4:**



మండలం పరిధిలోని నాగులవంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణములో ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఆదివారం విజయవంతం అయింది ఈ శిబిరాన్ని చింతకాని ఎస్సై నాగులమీర కార్యక్రమాని ప్రారంభించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా వ్యాధి అనేది జన్యుపరం,మేనరిక వివాహాలు చేసుకోవడం ద్వారా ఈ వ్యాధి వస్తుందని దీనికి నివారణ ఒక్కటే మార్గం అని, ప్రతి ఒక్కరూ తలసేమియా నివారణ లో భాగం కావాలని. తలసేమియా చిన్నారుల కొరకు ప్రతి నెల అనేక చోట్ల రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు ఇదే క్రమంలో చిన్నారులకు ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యంలో చిన్నారులకు రక్త ని అందించడం ఎంతో హర్షించదగిన విషయం అన్నారు ఈ సందర్భంలో సొసైటీ నిర్వాహకులు ఇరుగు నవీన్ మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక సారి రక్తం



ఎక్కించాల్సి ఉంటుందని, లేకుంటే వారి ప్రాణాలకు ప్రమాదమని, అనేక మందికి రక్తదానం అంటే అపోహ ఉందని అపోహలు వీడి ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాలని తమ సంస్థ ద్వారా, ప్రతి నెల తలసేమియా చిన్నారుల కొరకు, గర్భిణి స్త్రీలు, రోగుల, కొరకు రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు . అనంతరం తగరము రమేష్ మాట్లాడుతూ కొత్తగా వివాహం చేసుకునే వారు హెచ్ బి టు పరీక్షలు చేయించుకోవడం వలన పుట్టబోయే పిల్లలకు తల సేమియా వ్యాధి వస్తుందా రాదా అని ఈ పరీక్ష ద్వారా నిర్ధారణ అవుతుందన్నారు ఈ పరీక్షలు చేయించుకొని పుట్టబోయే పిల్లలకు ఆయురారోగ్యాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,సీతంపేట మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య ,తోటకూర వెంకట నరసయ్య, ఆలస్యం రవి ,రౌతు అప్పారావు, కోపూరి నవీన్,ఇమ్మడి చెట్టి నారాయణరావు, రాము, మదన్ ,కంభం రాము కంభం నాగేశ్వరరావు, బట్టు తిరపయ్య , సంస్థ అధ్యక్షుడు ఇరుగు నవీన్ కుమార్, సభ్యులు తగరం రమేష్, కటకం రత్నాకర్, మదన్ సాయి, రాజేష్, రమేష్, వసంత్, బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు సైదులు, గోపి పాల్గొన్నారు.

# తూము ప్రకాష్ రావు ఆశయాలను కొనసాగిస్తాం

## - బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము ప్రకాష్

**బోనకల్, ప్రభాతవార్త :**

పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన సిపిఐ సీనియర్ నాయకులు, అమరజీవి తూము ప్రకాశ రావు ఆశయాలను కొనసాగిస్తామని ఆయన మనవడు, బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము ప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్, కంటి 56వ ప్రత్యేక క్యాంపు ఆదివారం విజయవంతమైంది. ఈ సందర్భంగా తూము ప్రకాష్ ఈ క్యాంపుకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేదలకు, దళితులకు ఆస్తి దక్కాలన్న ఉద్దేశ్యంతో రాయన్నపేట, కలకోట గ్రామాల్లో భూమి, ఇళ్లు, ఇళ్ల స్థలాలు పంచిపెట్టిన ఘనత ఈ ప్రాంతంలో తూము ప్రకాష్ రావుకే దక్కిందన్నారు. ప్రజల కోసం పాటు పడే వారిని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని, అందుకు తూము ప్రకాశరావు ఓ ఉదాహరణ అని అన్నారు. ఈ ప్రాంత ప్రజల అభ్యున్నతి కోసం పోరాడి తన సర్వస్వాన్నీ సైతం త్యాగం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. బీపీ, షుగర్ పేషంట్లకు బత్తినేని ట్రస్ట్ వైద్యసేవలు ఓ వరమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించేలా వారి కుటుంబ సభ్యులందరూ బత్తినేని



చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి విద్య , వైద్య, సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. బిపి, షుగర్ పేషంట్లు తప్పనిసరిగా నెలకు ఒక్కసారి వైద్యపరీక్షలు చేయించుకొని, క్యాంపు వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ క్యాంపులో 100 మందికి బిపి, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించగా, ట్రస్ట్ సభ్యులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, క్యాంపు సహాయకులు, ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావుల చేతుల మీదుగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్రరావు, బోళ్ల ప్రసాద్ రావు, టిడిపి నాయకులు దుగ్గి భద్రయ్య,క్యాంప్ సహాయకులు ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం..

## - నేటి నుండి మండలంలో రెవెన్యూ సదస్సులు: తహసీల్దార్

**బోనకల్, ప్రభాతవార్త :**



భూభారతి చట్టం 2025 కు సంబంధించిన భూ సమస్యల పరిష్కారం నకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని మండల తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలోని రెండో మండలం బోనకల్ మండలం ఎంపిక చేశారని తెలిపారు. ఈనెల 552025 రోజునుండి దివి 165 2025 వరకు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రెవెన్యూ సదస్సులు బోనకల్ మండలం నందు గ్రామ వారీగా సదస్సులు నిర్వహించబడునని పేర్కొన్నారు. కావున గ్రామంలో షెడ్యూల్ ముందు రోజు చాటింపు చేయించబడునని, అదేవిధంగా దరఖాస్తు ఫారం రైతుల ఇంటింటికి పంపిణీ చేయబడునని ఈ సందర్భంగా తెలియజేశారు. భూ సమస్యలకు సంబంధించి ఆర్జీలు రైతులు సదరు సదస్సుకు హాజరై వారి వద్ద ఉన్న ఆధారాలతో దరఖాస్తు చేసుకొనుగలరని కోరారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# 35 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా కలుసుకున్న స్నేహితులు

**ముదిగొండ ప్రభాతవార్త :**



పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఆదివారం ముదిగొండ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో జరిగింది. మండల కేంద్రం ముదిగొండలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 35 ఏళ్ల క్రితం 1989 – 90లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ముదిగొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి దశలో తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఏ యే వృత్తులలో స్థిరపడ్డారు, తమ జీవితాల్లో సాధించిన విజయాలను గురించి వేదికపై ఒకరిని ఒకరు పంచుకున్నారు. సమ్మేళనానికి హాజరైన గురువుల పాదాలకు నమస్కరించి, పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారి జ్ఞాపికాలను అందజేసి, సంపక్తి భోజనాలు చేశారు. అనంతరం పాఠశాలను సందర్శించారు. వారి ఆటపాటలతో అందరిని అలరించారు. పూర్వ విద్యార్థులు కమర్తపు కిరణ్, వెంపటి శ్రీను, యలమద్ది శ్రీను, ఇంద్ర కుమార్, మాచర్ల ఉపేందర్, బంక మల్లయ్య, యస్కె ఖాసిం, లక్ష్మి రాజ్య, రమాదేవి, భాగ్యయ్య, నక్క నరసింహారావు, పరిపూర్ల చారి తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ మానవాళి గతిని మార్చింది ఎర్రజెండా

## - మేడే వారోత్సవాలలో వక్తలు

**బోనకల్, ప్రభాతవార్త :**

ప్రపంచంలో కార్మికుల, కర్షకుల మానవాళి గతిని మార్చింది ఎర్రజెండా అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బొంతు రాంబాబులు అన్నారు. బోనకల్ మండలం రాపల్లి గ్రామంలో సిపిఐ సిపిఎంల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన 139 వ మే డే వారోత్సవాలలో వాళ్ల ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ... తొలుతా రాపల్లి గ్రామంలోని ఎస్సీ బీసీ నీలతో పాటు గ్రామంలో బొడ్డురాయి సెంటర్ వద్ద ఉన్న సిపిఐ సిపిఎం పతాకాలను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం ఎనిమిది గంటల పని విధానం కై పోరాడిన కార్మికుల రక్తంలో నుంచి ఆరుభవించింది ఎర్రజెండా అన్నారు. ఎర్రజెండా ఏర్పడిన నాటినుండి అప్పటివరకు దోపిడి సమాజంలో బతుకుతున్న మానవాళిని పోరాటం వైపు నడిపించి వారి గతిని మార్చిందన్నారు. శ్రమ దోపిడీయే లక్ష్యంగా చేసుకొని సంపదను గడించే పెట్టుబడిదారుల దోపిడి కూరల నుండి శ్రామికులను రక్షించింది ఎర్రజెండా అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 196 దేశాలలో ఎర్రజెండా ఎగిరింది అన్నారు. భారతదేశంలో 1923వ సంవత్సరంలో చెన్నై నగరంలో అప్పటి కమ్యూనిస్టు నాయకులు సింగారవేలి శెట్టి ఆర్ మొట్టమొదటిసారి ఎర్రజెండా ఎగరవేశారన్నారు. 1920 సంవత్సరంలో ఏఐటీయూసీ అవర్భవించిందని ఆనాటి నుండి నేటి వరకు కార్మికులు ఎర్రజెండా నీడలో తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నారన్నారు. వందల సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల రూపంలో ఉన్న హక్కులను నరేంద్ర మోడీ హరించేందుకు నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారన్నారు.. నరేంద్ర మోడీ ఏ చట్టం తీసుకు వచ్చిన అది ప్రజా వ్యతిరేక చట్టంగానే ఉందన్నారు.. మూడు వ్యవసాయ నల్ల చట్టాలతో పాటు నాలుగు లేబర్ కోడ్ లు, నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ యాక్ట్, నిన్నగాక మొన్న తీసుకువచ్చిన వర్క్ బోర్డ్ అమెండ్మెంట్ యాక్ట్, ఇలా ప్రతిదీ ప్రజా వ్యతిరేక చట్టంగా పేరుందాయన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క చట్టాన్ని కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తీసుకురాలేదన్నారు.. చివరికి మే డే స్ఫూర్తిగా వచ్చిన ఎనిమిది గంటల పని విధానాన్ని కూడా కాలరాశి 10 గంటలు 12 గంటలు పని విధానాన్ని తీసుకువచ్చాడన్నారు. ఆపరేషన్ కగారు పేరుతో దండకారణ్య ప్రాంతంలో ఉన్న ఆదివాసులను అన్యాయంగా చంపేస్తున్నారన్నారు. వాస్తవానికి మావోయిస్టులో వేరువేత పేరుతో గూడెంలో గూడెంలోనూ, గుంపుల గుంపులను, గ్రామ గ్రామాలను ఖాళీ చేయించి గుండు గుత్తాగా మల్టీ నేషనల్ కంపెనీలకు ఆ అడవుల్లో ఉన్న అపారమైన కనిజ సంపదను అప్పజెప్పడానికి కుట్ర చేస్తున్నారని దానికి ఆపరేషన్ కగార్ పేరు పెట్టి మావోయిస్టుల పేరుతో అమాయకమైన గిరిజనులను చంపుతున్నారని వారు ఆరోపించారు. ఆపరేషన్ కగారు పేరుతో జరిగే ఎన్కౌంటర్ లన్ని ప్రభుత్వ హత్య లేనన్నారు. దీనిని ఖండించకపోతే రేపు మరొక పేరు చెప్పి ముస్లింలను, ఇంకొక పేరు చెప్పి క్రిస్టియన్లను , తర్వాత కమ్యూనిస్టులను చంపుకుంటూ వస్తారని వారు విమర్శించారు. కనుక ప్రజలందరూ మొక్కకంఠంతో కనిజ సంపదను దోచుకునేందుకు చేపట్టిన ఆపరేషన్ కగారును వ్యతిరేకించాల్సిందేనన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు, గ్రామీణ ప్రాంత హార్తాల్ కు ప్రజలు మద్దతు ఇవ్వాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, బోనకల్లు మండల సిపిఐ సిపిఎం నాయకులు ఏనుగు రవి, కొనకోల్ల హనుమంతురావు, నల్లమల నాగేశ్వరరావు, సిపిఐ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిలు ఏనుగు రామకృష్ణ, గంగదేముల నరసింహ, నాయకులు అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 9న డిప్యూటీ సీఎం మండలానికి రాక

**-ఇందిర జల ప్రభ ద్వారా బోర్లను ప్రారంభించునున్న డిప్యూటీ సీఎం**
**-భట్టి విక్రమార్క ఏర్పాటులో అధికారులు నిమగ్నం**

**చంద్రుగొండ, ప్రభాతవార్త :**

రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈనెల 9న మండలానికి రావడం దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తుంది ? ఈ సందర్భంగా గత రెండు రోజుల నుండి అధికారులు ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిర జల ప్రభ ద్వారా ఆర్ ఓ ఎఫ్ ఆర్ ఓ పట్టాలు పొందిన గిరిజనులకు 100 సబ్సిడీతో బోర్లు వేయించి సోలార్ పంపు సెట్లు ద్వారా నీటిని అందించే దానిలో భాగంగా మండలంలోని బెండలపాడు గ్రామాన్ని పైలట్ గ్రామపంచాయతీగా ఎన్నుకొని ఇప్పటికే 307 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన విషయము తెలిసిందే. అదే గ్రామంలో పోడు పట్టాలు పొందిన గిరిజన రైతులు ఎక్కువ శాతం ఉన్నందున 190 మంది ఉండడంతో గిరిజన ప్రాంతం కావడం ఈ గ్రామాన్ని మరోసారి పైలట్ ప్రాజెక్టు ద్వారా ఎంపిక చేసి ఈ నెల తొమ్మిదిన గ్రామపంచాయతీలో ఇందిర జల ప్రభ ద్వారా మంజూరైన సోలార్ పంప్ సెట్లును ప్రారంభించే అందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అందులోని భాగంగానే ఆదివారం ఐటిడిఏ పిఒ ఆదేశాల మేరకు జువాలజిస్ట్ రాజ్ కుమార్ తమ సిబ్బందితో బెండల పాడు గ్రామంలోని రేసు నాగరాజు, పద్దం. వెంకటేష్,



బోరు పాయింట్లను గుర్తిస్తున్న జువాలజిస్ట్

ఈసం లక్ష్మీబాయి అనే ముగ్గురు గిరిజన పోడు రైతుల భూములలో బోరు పాయింట్లను గుర్తించారు. అదేవిధంగా ఆరోజు జరిగే సభ వేదికకు సుమారు ఆరు ఎకరాలకు పైగా భూమిని డోజర్లతో చదును చేసే పనిలో యువ నాయకులతో పాటు అధికారులు నిమగ్నమయ్యారు. అధికారుల తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని మొత్తం 699 ఆర్ఓఎఫ్ఆర్ఓ పట్టాలు పొందిన రైతులు ఉన్నట్లు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద బెండలపాడు గ్రామంలోని ఆర్ ఓ ఎఫ్ ఆర్ వో ద్వారా పట్టాలు పొందిన 160 నుండి 170 మందికి 100 సబ్సిడీతో బోర్లు వేయించి సోలార్ పంపు సెట్లు వేయించునున్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా మండలములోనే ఆర్ ఓ ఎఫ్ ఆర్ ఓలో పట్టాలు పొందిన మిగిలిన గిరిజనులకు త్వరలోనే ఇందిర జల ప్రభ ద్వారా 100 సబ్సిడీతో సోలార్ పంప్ సెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా బెండలపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు బోర్ర సురేష్ మాట్లాడుతూ ...వ్యవసాయ కూలీ



సభా వేదిక ప్రాగణం చదును చేస్తున్న దృశ్యం

పై జీవిస్తున్న మా బెండలపాడు గ్రామాన్ని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మా గిరిజన ఎమ్మెల్యే మా గ్రామాన్ని గుర్తించి దత్తత తీసుకొని అభివృద్ధి పదంలో పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యేకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. మా గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గ్రామంగా ఎంపిక చేసి 300 ల ఇండ్లకు పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలని లక్ష్యంతో గ్రామాన్ని అభివృద్ధితోపాటు వ్యవసాయ రంగంలో కూడా పోడు పట్టాలు పొందిన గిరిజనులకు 100 సబ్సిడీతో బోర్లు వేయించి సోలార్ పంప్ సెట్లు ద్వారా నీటిని అందించడంతో తరతరాలుగా వెనకబడిన మా గిరిజన కుటుంబాలను వెలుగులోనికి వచ్చాయన్నారు.



యువ నాయకుడు సురేష్

# అధికారులు ... మా రహదారి మార్గాన్ని బాగు చేయరా?

**-లింకు రహదారికి మోక్షం లేదా!**

**కారేపల్లి, మే 4, ప్రభాతవార్త :**

గ్రామాల మధ్య లింకు రహదారులు అధ్వానంగా మారిన ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో నేడు ఒకటిన్నర కిలోమీటర్ల రహదారి మార్గం గుంటలమయమై వాహనదారులు రైతులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వైనం ఇది మా రహదారి మార్గాన్ని బాగు చేయరా అని బాధిత గ్రామాల ప్రజలు తమ గోడు పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్న తీరు ఇది! దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామపంచాయతీ పరిధిలో గల గాజుల తండా గ్రామం నుండి ఉసిరికాయలపల్లి సీతారాంపురం బీటీ రహదారి మార్గం వరకు ఒకటిన్నర కిలోమీటర్ల మట్టి లింకు రహదారి మార్గం కలదు ప్రతినిత్యం ఈ రహదారి మార్గం ద్వారా రైతులు తమ పొలాలకు వెళ్లడంతోపాటు ఏజెన్సీ గ్రామాలకు వెళ్లేందుకు తక్కువ సమయం తీసుకుంటుంది అయితే ఈ రహదారి మార్గానికి ఎలాంటి మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రస్తుతం లోతైన గుంటలు పడి ప్రయాణించడానికి వీలు లేకుండా ఉంది ఈ మార్గంలో రహదారి చుట్టూ తుమ్మ చెట్లు కొమ్మలు అల్లుకొని ప్రమాదకరంగా మారింది ఈ మార్గంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం లేదు పలుమార్లు ఈ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేలు ఎంపీలకు వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని స్థానికులు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు మా రహదారి మార్గాన్ని బీటీ నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని బాధిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# పూరిగుడిసెల బతుకుల్లో ఇందిరమ్మ వెలుగులు లేనట్లేనా..?

**-ప్రజా పాలనలోనూ ఇందిరమ్మ ఇండ్లు హస్తం వారికేనా...?**
**-ఇష్టా రాజ్యాంగా ఇందిరమ్మ కమిటీలు..!**
**-ప్రభుత్వ నిబంధనలకు పాతర..**
**-నాయకుల కనుసన్నల్లోనే ప్రభుత్వాదికారుల సర్వే..?**
**-ఎంపికలపై తలలు పట్టుకుంటున్న గ్రామాధికారులు**
**-ఆందోళనలో లబ్ధిదారులు**

**కొణిజర్ల, మే 04, ప్రభాత వార్త:**

స్వతంత్ర భారతదేశంలో నాటి నుండి నేటి వరకు ఆర్థిక సంపద,వనరులు కొద్ది మంది కబంద హస్తాల్లోనే గుట్టలు గుట్టలుగా పేరుకుపోవడంతో ఉన్నోడు ఇంకాస్త ఉన్నోడుగానే వృద్ధి చెందుతూ, పేదోడు, మరీ దిగజారి నిరుపేదోడిగానే బక్క సిక్కుతూ సరైన కుడు, గూడు, గుడ్డ కరువై పట్టెడఅన్నం కోసం రెక్కలు ముక్కలుగా చేసుకుంటూ నేటికీ పూరి గుడిసెల్లోనే జీవనం కొనసాగిస్తూ కాలం నెట్టుకొస్తున్న తీరు గ్రామాల్లో, పట్టణాల్లో మధ్యతరగతి శ్రమజీవుల ఆకలి కేకల అర్ధనాదాలు నేటికీ అడుగడుగునా కనబడుతున్న తీరు నేటి స్వతంత్ర భారతావని అభివృద్ధి తలమానికగా ఉండడం దురదృష్టకరం..కాగా ప్రభుత్వాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే దృఢ సంకల్పంతో లెక్కకు మించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా, ప్రభుత్వ లక్ష్యం పక్కదారి పట్టి పెద్ద మొత్తంలో అవినీతిపరులు జేబుల్లోకి వెళ్లి, అసలైన పేదోళ్లకి కొసరుగా అందుతూ పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోకపోవడం శోచనీయం. ఇదిలా ఉండగా నేడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన పేదలందరూ గౌరవంగా జీవించేలా సొంత



ఇంటి కలను సాకారం చేస్తామనే లక్ష్యంతో ముందడుగు వేసి, వారి బతుకుల్లో ఇందిరమ్మ వెలుగులు నింపుతామని శపథం చేసి, ఆ దిశగా గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేసి, ప్రభుత్వ యంత్రాంగం తో ప్రక్రియ కొనసాగుతూన్న తరుణంలో అదే గ్రామాల్లో కొందరు నాయకులు ప్రభుత్వ లక్ష్యాన్ని పక్కకు నెట్టి, వారి వారి కనుసనల్లో ఉన్నవారిని మాత్రమే అర్హులుగా చూపెడుతూ నిజమైన ఇండ్లు లేని నిరుపేదలకు లబ్ధి చేకూర్చకుండా అడుగడుగునా అడ్డుపడుతున్న వారి దౌర్భాగ్య తీరు కొణిజర్ల మండలంలో పూరి గుడిసెల బతుకులకు గుదిబండగా మారినట్లై, అసలు పూరి గుడిసెల బతుకుల్లో ఇందిరమ్మ వెలుగులు లేనట్లేనా ప్రజా పాలన లోనూ ఇందిరమ్మ ఇండ్లు హస్తం గుర్తు కలిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుసన్నల్లో ఉన్న వారికేనా అనే అనుమానంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతూ,,ఇందిరమ్మ కమిటీలు ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నాయని, ప్రభుత్వ నిబంధనాలకు విరుద్ధంగా గ్రామాల్లో నాయకుల మనసన్నల్లోనే అధికారులు సర్వే చేస్తున్నారని, ఇండ్లు లేని నిజమైన లబ్ధిదారులను పక్కన పెడుతున్నారని, గ్రామ అధికారులకు విన్నవించుకుంటూ, ఆవేదన చెందుతున్నా మా చేతుల్లో ఏమీ లేదంటూ బదులు సమాధానమివ్వడం కొసమెరుపు. కాగా ఇట్టి విషయమై ఓ ప్రక్క నాయకులు,అధికారులు, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, అధైర్య పడొద్దని ప్రకటనలు చేస్తున్నా గ్రామాల్లో నాయకులు వారి వారి ఇస్టారాజ్యంగా వ్యవహరిస్తుండడం గమనార్హం.

**-ముప్పై యేండ్లుగా తడికెల పాక, రేకుల్లోనే జీవనం**

కొణిజర్ల మండల పరిధిలో గల చిన్నమునగాల గ్రామానికి చెందిన ఇలారపు సులోచన, భర్త కృష్ణ (లేటు) మాట్లాడుతూ మా పెళ్ళై ముప్పై యేండ్లుగా తడికలపాకలలోనే జీవనం కొనసాగిస్తూ,నేడు ఆ కాస్త రేకులు కట్టుకొని నెట్టుకోస్తూ కాలం గడుపుతున్నామని కనీసం



మరుగుదొడ్డి కూడా లేని దుస్థితిలో ఉన్నామని, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించండని అధికారులకు అర్జీ పెట్టి, నాయకులును అడిగినా కనికరం చూపడం లేదని, మరో దఫా లిస్టులో పెట్టి చూద్దామంటున్నారని , వర్షాకాలం వస్తే గాలి, దుమ్ము, వర్షానికి, ఉండలేకపోతున్నా మని ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఇట్టి విషయమై ప్రభుత్వం, ఉన్నంతాధికారులు స్పందించి గ్రామాల్లో పటిష్టమైన సర్వే చేపట్టి,ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలను గుర్తించి, ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.


# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**-శ్త్రాసోక్తంగా పట్టాభిషేక మహోత్సవం**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండు వగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను చిత్రకూటమండపానికి మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.కళ్యాణం అనంతరం శ్రీస్వామి వారికి పట్టాభిషేక మహోత్సవాన్ని అర్చకస్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు.



# ముగ్గురు మంత్రులతో నాకు విభేదాలు లేవు

**-ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**-తెలంగాణ సన్నబియ్యానికి కేంద్రంతో సంబంధం లేదు**
**-పాత్రికేయుల సమావేశంలో ఎంపీ రఘురామిరెడ్డి**




**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు, ఎమ్మెల్యేలతో తనకు ఎటువంటి విభేదాలు లేవని అందరితో కలిసి పని చేస్తున్నానని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి చెప్పారు. ఆదివారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. గడిచిన యాదాదికాలంగా తాను పార్లమెంటు సభ్యుడుగా ఇప్పటివరకు ఏఏ అంశాలపై పార్లమెంట్లో ప్రస్తావించారో, ఏ ఏ అంశాలపై సానుకూల స్పందన వచ్చి ,మంజూరులు జరిగాయో తెలియజేశారు. 68 రోజుల పాటు పార్లమెంటు సమావేశాలు జరిగితే 60 రోజులు పార్లమెంటుకు హాజరై 60 ప్రశ్నలు లేవనెత్తినట్లు ఆయన తెలిపారు. ఇక తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది పనులు చేస్తుంది కానీ వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెనకబడి ఉన్నామని ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చే స్థానిక ఎన్నికల నాటికి అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన అన్నారు. కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించడం లేదంటూ వేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ,తాను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నియోజకవర్గంలో ఎక్కువ కార్యక్రమాల్లో పాల్గొన్నానని అధికారికంగా మధిర నియోజకవర్గంలో రెండుసార్లు, పాలేరు నియోజకవర్గంలో రెండుసార్లు మాత్రమే పాల్గొన్నానని చెప్పారు. తాను విస్తృతంగా పర్యటించకపోవడానికి కారణం తెలిపారు. స్థానిక శాసనసభ్యులతో కలిసి కాకుండా నేరుగా పర్యటించకూడదని సూచన ఉందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. తమది రాజకీయ కుటుంబమని 2009లోనే తాను పోటీ చేసేందుకు టికెట్ ఆశించగా అవకాశం దక్కలేదు అన్నారు. 2014లో ఎంపీ టికెట్ ఆశించగా రాజ్యసభ ఇస్తామని చెప్పిన పార్టీ ఆ తర్వాత అది కూడా ఇవ్వలేదని తెలిపారు. 2019లో రేవంత్ రెడ్డి తనను పాలకుర్తి నుండి పోటీ చేయాలని కోరగా తాను అంగీకరించలేదని ,కాగా 2023లో తనకు అవకాశం దొరికిందని అవకాశం ఇచ్చినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు.

**-హెల్త్ ,వ్యవసాయం, విద్య పై ప్రశ్నలు అడిగాను**

పార్లమెంట్లో తాను ప్రధానంగా వైద్యం వ్యవసాయం విద్యారంగాలపై ప్రత్యేకంగా ప్రశ్నలు అడగటం తో పాటు ఆయా సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల కేంద్ర మంత్రులతో అనేక పర్యాయాలు సమావేశమై పరిష్కారానికి కృషి చేశానన్నారు. ఖమ్మం జిల్లాలో తల సేమియా వ్యాధితో బాధపడే వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉందని అన్నారు. ఇక ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పనితీరు పూర్తిగా గాడి తప్పిందని అందుకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ కింద ప్రధాన ఆసుపత్రిని ఉంచడమే కారణం అని ఆయన పేర్కొన్నారు. మహబూబాబాద్ వంటి చిన్న సెంటర్లో 150 పడకల ఆసుపత్రి ఉంటే ఖమ్మం నగరంలో ని ఆసుపత్రిలో వంద పడకలే ఉన్నాయి అన్నారు. ఆసుపత్రి సమస్యలన్నీ పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. గత సంవత్సరం వరదల సమయంలో తానే బాధితులకు సహాయం చేసే విషయంలో ముందున్నానన్నారు. కలెక్టర్ తో ఎక్కువసార్లు మాట్లాడి సహాయ పునరావాస ఏర్పాట్లు చేయించడంలో తన వంతుగా కృషి చేశానన్నారు. పాపటపల్లి నుండి సరేట్గా వేసే రైల్వే లైన్ విషయంలో అధికారులు ఎవరికీ తెలియకుండానే గతంలోనే డిపిఆర్ చేశారని, దానివల్ల ఖమ్మం రూరల్ లోని అత్యంత విలువైన భూములు రైల్వే ట్రాక్ పరిధిలో పోతుంటే రైల్వే మంత్రిత్వ అనేక పర్యాయాలు చర్చించి పాత రూటును మార్పించి కొత్తగా అబ్బాయిపాలెం అర్బన్ మీదుగా రైల్వే లైన్ను మార్పించానని ఆయన తెలిపారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే శాఖకు చెందిన 5500 గజాల స్థలాన్ని ఇప్పించేందుకు కృషి చేశానన్నారు. దనరాపురం అండర్పాస్ త్వరలో పూర్తి అవుతుందని తెలిపారు. అదేవిధంగా ధన్సులాపురం గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఇరువైపులా దాదాపు 12 కిలోమీటర్ల రోడ్డు మంజూరు చేసేందుకు నితిన్ గడ్కరితో అనేకసార్లు సమావేశమై ఒప్పించానన్నారు. గత ఏడాది వరదల కారణంగా ఎఫ్సిఐ గోడౌన్లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం నాలుగువేల మెట్రిక్ టన్నులు తడిసిపోయాయని అక్కడ అధికారులు తనకు చెప్పినట్టు పేర్కొన్నారు అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పేదలకు ఇస్తున్నందున ఎఫ్సిఐ గోడౌన్లలో దొడ్డు బియ్యం భారీగా నిల్వ ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యానికి కేంద్రానికి ఎటువంటి సంబంధం లేదన్నారు. సన్న బియ్యం కేంద్రం ఇచ్చే బియ్యమేనని బిజెపి చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. భూభారతి వల్ల రైతులు తమ భూముల సమస్యలను నేరుగా కోర్టుకు వెళ్లకుండా ఆర్డీవో కలెక్టర్ స్థాయిలోనే మూడు అంచలుగా పరిష్కారం చేసుకునే అవకాశం కల్పించామని అదే ధరణి లో సమస్య ఏర్పడితే నేరుగా రైతులు కోర్టులోనే తేల్చుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**-ఎయిర్ పోర్టు ఫైల్ పక్కన పెడితే బిఆర్ఎస్ పట్టించుకోలేదు**

కొత్తగూడెం ఎయిర్ పోర్టు వ్యవహారం గతంలోనే కేంద్ర ప్రభుత్వం పక్కన పెడితే గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కనీసం ఆ విషయాన్ని చెప్పలేదని ఎంపీ పేర్కొన్నారు .తాజాగా తమ ప్రభుత్వం మరోచోట స్థలాన్ని 950 ఎకరాలు చూపించిందని దానిపై ఎయిర్ పోర్ట్ అథారిటీ బృందం వచ్చి పరిశీలించిందని తెలిపారు.పక్కనున్న గుట్టలు ఎత్తు ఎంత ఉందో అంచనా కరెక్ట్ గా వేసి తెలపాలని చెప్పిందని తెలిపారు. ఎత్తు సంగతి అలా ఉంచితే అదే స్థలాన్ని ఖాయం చేయడానికి సాంకేతికంగా కావలసిన అవకాశాలను తాము చూపించామని రఘురామిరెడ్డి తెలిపారు .కొత్తగూడెం రైల్వే స్థలం 5500 చదరపు గజాలు ఇప్పించే విషయంలో రైల్వే మంత్రి తో ఎనిమిది సార్లు సమావేశమైనట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కువ టూరిజం అభివృద్ధి చేసేందుకు పులిగుండాల 225 ఎకరాల అటవీ ప్రాంతంలో ఎకో ఫారెస్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ అడవిలో పెద్దపులి మినహా చిరుతపులులతో సహా అన్ని రకాల జంతువులు పక్షులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.


**-జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై మాట్లాడుతాను**

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. స్తంభాద్రి జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కారం చేయడానికి ఎంపీగా చొరవ తీసుకోవాలని తమకు సహకారం అందించాలని కోరగా తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. జర్నలిస్టుల రైల్వే పాస్ విషయంపై ఇప్పటికే రైల్వే మంత్రిత్వ మాట్లాడానని పార్లమెంట్లో ఈ అంశాన్ని లేవనెత్తానని ఆయన తెలియజేశారు. కొత్తగా తెచ్చిన ల అమెండ్మెంట్ పై కూడా తాను మాట్లాడాలనుకుంటున్నానని దానిపై సమగ్రంగా స్టడీ చేసి మాట్లాడుతానని ఆయన పేర్కొన్నారు.




## న్యాయవాద సవరణ బిల్లు 2025పై ఖమ్మం ఎంపీకి వినతిపత్రం

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త :** న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, న్యాయవాద సవరణ బిల్లు 2025 పై పార్లమెంట్లో గళం విప్పాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డికి ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు తాళ్లూరి దిలీప్ చౌదరి ఆదివారం ఎంపీ క్యాంప్ ఆఫీస్లో కలిసి వినతిపత్రం అందజేశారు. సెక్షన్ 4(1)(డీ) మరియు 49బీ ని పూర్తిగా రద్దు చెయ్యాలని, కేంద్ర ప్రభుత్వం ద్వారా ముగ్గురు నామినీలను మరియు వారి యొక్క సలహాలు సూచనలను బార్ కౌన్సిల్ కి ఆపాదించటం సరికాదని, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఒక స్టాట్యూటరీ బాడీ అని,అది ఒక న్యాయవాద ఇండిపెండెంట్ ఆర్గనైజేషన్ అని తెలియజేసారు. సెక్షన్ 48ఏ (2) ద్వారా కేంద్ర ప్రభుత్వం విదేశీ లా ఫర్మ్ ని నిషేధించాలని, సెక్షన్ 35 ఆల్రెడీ అందుబాటులో ఉండగా సెక్షన్ 26ఏ ని కారణం లేకుండా న్యాయవాదుల యొక్క సభ్యత్వం రద్దు చేయడంను పూర్తిగా వ్యతిరేకించడం జరిగిందని, సెక్షన్ 3ఏ ప్రకారం, తెలంగాణ బార్ కౌన్సిల్ అనే పేరుని న్యాయవాద సవరణ బిల్లు 2025 లో జతపరచాలని కోరారు. న్యాయవాద సంక్షేమం మరియు వారి యొక్క హక్కులని కాపాడాలని, వారికి సంబంధించిన అంశాలను సవరణ బిల్లు లో పెట్టాలని , సెంట్రల్ నోటరీ పబ్లిక్ ఎఫ్.ఎన్వో.15011/2021-ఎన్‌కి సంబంధించి తెలంగాణ రాష్ట్రములో సత్వరమే నోటరీ నియామకం చేపట్టాలని,న్యాయవాద సవరణ బిల్లు కి సంబంధించి చాలా అంశాలను బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మరియు స్టేట్ బార్ కౌన్సిల్ యొక్క సలహాలు సూచనలు కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకునే విధంగా ఉండాలని కోరారు. ఇట్టి వినతిపత్రం పై స్పందించిన ఖమ్మం ఎంపీ త్వరలో కేంద్ర ప్రభుత్వం కి సిఫారసు లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఎక్స్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ పసుపులేటి శ్రీనివాస్, న్యాయవాది మంద సురేష్ పాల్గొన్నారు.



## గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# త్రివేణి విద్యార్థులను అభినందించిన ఖమ్మం ఎంపీ

**ఖమ్మం విద్యా విభాగం, మే 4, ప్రభాత వార్త:** పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషి ఫలితంగానే ఈ ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎంపీ కి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ తో కూడిన చదువుల వల్ల ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయి అని భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని కొనియాడారు. త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులు సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి




పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్,వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, అశోక్ , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు

**పినపాక ప్రభాత వార్త మే 4:**



కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోడిశాల. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ పారదర్శకంగా అందజేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ మండల వ్యాప్తంగా స్థానిక అధికారులు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల జాబితా కోసం ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో తిరిగి నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలను అందేలా పారదర్శకంగా అందజేయడానికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ నేపథ్యంలో ప్రజలు ప్రభుత్వ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ఎటువంటి అవకతవకలు జరగకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## బిజెపి పార్టీ మధిర మండల అధ్యక్షులుగా గడ్డం శ్రీహరి


**మధిర మే 4 ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ మధిర మండల అధ్యక్షులుగా మాటూరుపేట గ్రామానికి చెందిన గడ్డం శ్రీహరిని నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఆదివారం ఉత్తర్వులు ఇచ్చారు. గత 20 సంవత్సరాలుగా మధిర మండలంలో బిజెపి పార్టీలో చురుకుగా కార్యక్రమాలలో పాల్గొంటూ తనదైన ముద్ర వేసుకున్న గడ్డం శ్రీహరి కి పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీహరి మాట్లాడుతూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, మోడీ నాయకత్వంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అందేలా కృషి చేస్తానని తెలిపారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ,జిల్లా నాయకులకు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గుర్రం శివకు నివాళులర్పించిన ఎమ్మెల్సీ తాతా మధు

**మధిర మే 4 ప్రభాతవార్త :**



దెందుకూరు గ్రామానికి చెంది, ప్రస్తుతం మధిరలో నివాసం ఉంటున్న సీనియర్ నాయకులు దివంగత గుర్రం శివ చిత్రపటానికి బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధు నివాళులర్పించారు. ఆదివారం గుర్రం శివ దశదినకర్మ పట్టణంలోని 4వ వార్డ్ కృష్ణుడి గుడి వద్ద వారినివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ శివ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తీళీళీ నాయకులు మొండితోక జయాకర్ ,మధిర మండల , టౌన్ అధ్యక్షులు రావూరి శ్రీనివాస్ , పల్లపోతు వెంకటేశ్వర్లు , కోటేశ్వరరావు ,గురం రామారావు , నరసింహారావు ,మధిర మునిసిపల్ మాజీ కో ఓప్షన్ సభ్యులు కొఠారి రాఘవరావు , రైతు సంఘ నాయకులు మంచు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంకు సన్మానం



**మణుగూరు, ప్రభాతవార్త, మే 04 :**

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు మండలం వాసవినగర్ వాసులు కలిశారు. మంచి నీటి సమస్య పరిష్కారం కోసం వాటర్ ట్యాంకు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే పాయంకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాసవి నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

**- రూ.16 లక్షల విలువ గల చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 05 :**

అశ్వాపురం మండల కేంద్రంలో గల రైతు వేదికలో నిర్వహించిన అశ్వాపురం మండలానికి చెందిన పదహారు మంది లబ్ధిదారులకి సుమారు పదహారు లక్షల విలువ గల కల్యాణలక్ష్మి చెక్కులు మరియు మండలానికి చెందిన సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 31 మందికి 12,30,000 లక్షల చెక్కులను పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని తెలియజేశారు. మీ కుటుంబంలో ఆడబిడ్డకు పెళ్లి చేసి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి చెక్కులను మరియు ముఖ్యమంత్రి సహాయ నిధులను అందజేస్తుందని ఈ డబ్బులు జాగ్రత్తగా మీ కుటుంబ అవసరాలకు వాడుకోవాలని తెలియజేశారు. రాష్ట్రం లో అతిత్వరలో రాజీవ్ యువవికాసం ద్వారా లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రతి పేదవాడు సొంతింటి కల నిజం చేసుకునేందుకు ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఇటువంటి అవకతవకలకు వీలు లేకుండా పకడ్బందీగా అర్హుల ఎంపిక జరుగుతుందని, ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే నా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం తహశీల్దార్ స్వర్ణ, నెల్లిపాక సొసైటీ అధ్యక్షులు తుక్కాని మధుసూదన్ రెడ్డి, అశ్వాపురం మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షరీఫుద్దీన్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే ఖదీర్, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఓరుగంటి బిక్షమయ్య, మొండికుంట మాజీ ఎంపీటీసీ కమటం నరేష్,కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి రమేష్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి,పర్వత నరేష్,యువజన నాయకులు గొల్లపల్లి నరేష్, లబ్ధిదారులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలుచేయాలి

**- సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్‌రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, మే04 :**



ప్రభుత్వం రైతుల వద్ద నుంచి నేరుగా ధాన్యం కొనుగోలుచేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలంలో కల్లాల్లో ఆరబోసిన ధాన్యంను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వడ్లను సకాలంలో ప్రభుత్వం కొనుగోలుచేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దళారులు రైతులను దోచుకుంటున్నారని అన్నారు. సన్నవడ్లు కొనుగోలుచేస్తామన్న ప్రభుత్వం ఎందుకు కొనుగోలుచేయడంలేదని ప్రశ్నించారు. సకాలంలో రైతుల వద్ద ధాన్యంను కొనుగోలు చేయకపోవడంతో వర్షానికి ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ధాన్యం కొనుగోళ్లపై దృష్టిసారించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, రవి బాబు, అంజనేయులు, వీరన్న, రామచంద్రు, శ్రీను, సత్యం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలి

**- సిపిఎం పార్టీ నాయకులు నిమ్మల వెంకన్న**

**పినపాక ప్రభాతవార్త మే 4 :**



మండల కేంద్రం పినపాక గ్రామపంచాయతీలోని అర్హులైన పేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయాలని సిపిఎం పార్టీ నాయకులు నిమ్మల వెంకన్న డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ గ్రామం లో ఎక్కువగా గిరిజనులు, హరిజనులు ఉన్న నేపథ్యంలో ఇందిరమ్మ గృహాలు ఎక్కువగా మంజూరు చేయాలని సూచించారు. పంచాయతీకి మరిన్ని ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.సర్వే ప్రకారం అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి ఇల్లు మంజూరు అయ్యేలా కృషి చేయాలని ఆయన కోరారు. గ్రామపంచాయతీలో నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయాలని సిపిఎం పార్టీ తరపున కోరుతున్నట్లు నిమ్మల వెంకన్న తెలిపారు.

# సింగరేణి ఉనికి చాటేలా సమ్మెను జయప్రదం చేద్దాం

**ఇల్లందు, అర్బన్, మే 4, ప్రభుతవార్త :**




సింగరేణి ఉనికి చాటేలా మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కె. రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం విఠల్ రావు భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను, నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక సంఘాలను, కార్మికులకు బలహీనపరిచే విధంగా తయారుచేసి, యాజమాన్యానికి లబ్ధి చేకూరే విధంగా నాలుగు కోడ్ లు ఉన్నాయని, దీనికోసం జాతీయ కార్మిక సంఘాలన్నిటిని కలుపుకొని మే 20న నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కై దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు . మే రెండో వారంలో సమ్మె ముందుకు వెళ్లే విధంగా అన్ని కార్మిక సంఘాలతో చర్చలు జరుపుతామన్నారు. కోయగూడెం, సత్తుపల్లి ఓసి లకు 202122న టెండర్లు పిలిచిన ఇప్పటికి పనులను ప్రారంభించలేదని, టెండర్ పాలసీ ప్రకారం సంవత్సర కాలంలో పనులు ప్రారంభించక పోతే ఆ టెండర్లను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ విషయంపై కేంద్ర బొగ్గు గనుల కార్మిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర బొగ్గు గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క ను కలిసి కోయగూడెం, సత్తుపల్లి ఓబి, కోల్ టెండర్లను సింగరేణికి కేటాయించే విధంగా చూడాలన్నారు. తెలంగాణలో భూములు రేట్లు పెరగడంతో కార్మికులు భూమి కొనే పరిస్థితి లేదని, సింగరేణి కార్మిక వర్గానికి భూమిని కొని అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద వైఖరి వలన బొగ్గు గనులు రాకుండా అవుతున్నాయన్నారు. సింగరేణిలో 27 అండర్ గ్రౌండ్ మైన్ లు, 17 ఓసిలు ఉంటే 2025 ఆర్థిక సంవత్సరంలో సుమారు రెండు అండర్ గ్రౌండ్ మై లను మూసివేయనున్నారు. అందులో ఆర్ కె 6, కేకే 5 మైన్ ల ను సంవత్సరంలో మూయనున్నారు. వాస్తవానికి బొగ్గు పుట్టినిల్లు అయిన ఇల్లందులో సింగరేణి కార్మికులు ఒకప్పుడు 12,000 మంది ఉంటే నేడు 600 మంది కార్మికులు ఉన్నారన్నారు. జె కె 5 ఓసి మూతపడ నుండడంతో 12 మంది ఆపరేటర్లను ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారన్నారు. బొగ్గుకు పుట్టినిల్లుయిన ఇల్లందులో జెకె 5 ఓసి విస్తరణలో భాగంగా పూసపల్లి ఓసిని వెంటనే ప్రారంభించి, కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ కాకుండా చూడాలన్నారు. జె కె 5 ఓసి ఓబి, కోల్ టెండర్ ను ప్రైవేట్ కంపెనీకి అప్పజెప్పితే సింగరేణి కార్మికులు లేకుండా ప్రైవేటు వ్యక్తులతో పనులు చేయిస్తారన్నారు. ఈ విషయంపై సింగరేణి సిఎండిని కలిసి జె కె 5 ఓ సి లో కోల్ టెండర్ ను సింగరేణి సంస్థకు కేటాయిస్తే, సింగరేణి కార్మికులు బదిలీ కాకుండా ఇక్కడే ఉండే అవకాశం ఉంటుందన్నారు. సింగరేణి కార్మికునికి ఇల్లు కట్టుకోవడానికి పది లక్షల వడ్డీ లేని రుణం ఇచ్చినట్లు, కోల్ ఇండియా తరహాలో 30 లక్షలు ఇల్లు కట్టుకోవడానికి ఇవ్వాలన్నారు. సింగరేణి అండర్ గ్రౌండ్ మైన్ లు ఉన్నచోట సింగరేణి కార్మికులే క్యాంటీన్ నడిపే విధంగా చూడాలన్నారు. సింగరేణి కార్మికుల వైద్యం కోసం సంవత్సరానికి ..250 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న కార్పొరేట్ హాస్పిటల్ లు కార్మికుల దగ్గర నుండి 20 నుండి లక్ష రూపాయల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో ఓ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఏర్పాటుచేసి కార్మికుల వైద్యం కోసం పైసా ఖర్చు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కే. సారయ్య, కార్పొరేట్ కార్యదర్శి ఎస్ వి. రమణ మూర్తి, బ్రాంచ్ కార్యదర్శి ఎండి.నజీర్, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, అజ్మీర కిషోర్, మంచాల వెంకటేశ్వర్లు, ఎస్. రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరిని పరామర్శించిన మంత్రి తుమ్మల





**ఇల్లందు టౌన్, మే 4, ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఇల్లందులో పలువురిని పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇల్లందు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ బొమ్మగాని రమేష్ ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. అనంతరం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌరిశెట్టి సత్యనారాయణ అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి రావడంతో పరామర్శించి, ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సరికొండ ప్రసాద్, అబ్బురి డానియల్, ఎస్. రాజేష్, నందు, తుమ్మల అనుచరులు కనగాల పేరయ్య, ప్రభునాథ్, రాజేందర్, పాలమూరు బాలకృష్ణ, వత్స వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.కె. జానీ, కోటగిరి దన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలగవరంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**తల్లాడ, మే 04, ప్రభాతవార్త**

మండల పరిధిలోని తెలగవరం గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, అడపా అనిల్, కటికి కిరణ్, వారాల అజయ్, తూము నరసింహారావు, మోత్కూరి శ్రీనివాసరావు, నరసింహారావు, బుజ్జిబాబు, మస్తాన్, ప్రకాష్, అచ్చారావు, ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.



## వైరా మండల యాదవ సంఘం అధ్యక్షులుగా జవ్వాజి నాగరాజు

**వైరారూరల్,మే04,ప్రభాతవార్త:**




వైరా మండలం యాదవ సంఘం అధ్యక్షులుగా వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన జవ్వాజి నాగరాజు నియమితులయ్యారు. దానికి సంబంధించిన నియామక పత్రాన్ని యాదవ సంఘం పెద్దలు, మాజీ డిసిసిబి చైరనమన్ కూరాకుల నాగభూషణం జవ్వాజి నాగరాజుకు అందించారు. ఈ సందర్భంగా జవ్వాజి నాగరాజు యాదవ పెద్దలు కూరాకుల నాగభూషణం, గుమ్మా రోశయ్యతో పాటుపలువురు యాదవ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## వాలీబాల్ క్రీడలను విజయవంతం చేయండి : సిఐ

**గుండాల, మే 4 ప్రభాతవార్త :**

గుండాల, ఆళ్లపల్లి మండలాలతో పాటు కొమరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల కు చెందిన.యువకులు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ క్రీడలను విజయవంతం చేయాలని సీఐ రవీందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ... గుండాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మే నెల 8, 9 తేదీల్లో గుండాల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల యందు వాలీబాల్ క్రీడలు నిర్వహిస్తున్నందున యువకులు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వాలీబాల్ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని కోరారు. ఇట్టి చక్కటి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని 9908524590 9491692527 8897613054 ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ప్రైవేట్ విద్య వద్దు.. ప్రభుత్వ విద్య ముద్దు..

**- మండుటెండలో కుర్నవల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం...**

**తల్లాడ, మే 04, ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి, అనుభవం గల ఉపాధ్యాయులతో విద్యాబుద్ధులు నేర్చుకుంటే సమాజంలో రాణిస్తారని మండల పరిధిలోని కుర్నవల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి ఆధ్వర్యంలో సిబ్బంది కేశవాపురం గ్రామంలో ఫ్లెక్సీ చేతబట్టి కుర్నవల్లి పాఠశాలలో చేర్పించాలని ప్రచారం నిర్వహించారు. కుర్నవల్లి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం వట్టికొండ ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో వినూత్నంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులకు కనువిప్పు కలిగే విధంగా ఎండను సైతం లెక్కజేయకుండా కార్యక్రమం చేపట్టారు. పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులతో, ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన, ప్రత్యేక తరగతులతో పాటు వ్యక్తిగత శ్రద్ధ, ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్‌లు ఉచితంగా మధ్యాహ్న భోజనం, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సైన్స్ ప్రయోగశాల, గ్రంథాలయ సౌకర్యం, గ్రామపెద్దల సహకారంతో మెరుగైన విద్యార్థులకు ఆర్థిక సహాయం, ఎస్ఎస్‌సి విద్యార్థులకు పరీక్షల సమయంలో అల్పాహారం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని ఫ్లెక్సీలో నినాదాలు వ్రాయించి ప్రచార కార్యక్రమానికి నడుం బిగించారు. ఈ ఏడాది నాణ్యమైన విద్య ద్వారా గణనీయమైన ఫలితాలు సాధించడం జరిగిందని, 37 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 36 మంది విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి, మండలంలోనే ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించిన హాస్సికు ను వారి ఇంటికి వెళ్ళి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి తమ పాఠశాలలో చేర్పిస్తే మెరుగైన విద్యను అందించడం ద్వారా ఉత్తమ ఫలితాల సాధన కోసం తామంతా కృషిచేస్తామని హామి ఇస్తున్నారు. ఏది ఏమైనా రాను రాను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థ కుంటుపడుతున్న నేపథ్యంలో మారుమూల గ్రామమైన కుర్నవల్లిలో, పాఠశాల హెచ్ఎం, సిబ్బంది చేపట్టిన వినూత్న కార్యక్రమానికి గ్రామస్థులతో పాటు విద్యపై ఉన్న అభిమానులు జేజేలు పలకాల్సిందే. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుల్లయ్య, రామాచారి, రఘు, శివ, కిషోర్, రామకృష్ణ, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

# పేట ప్రభుత్వ వైద్యశాలలో పెరిగిన కాన్పులు

**- పెరిగిన నార్మల్ డెలివరీలు, తగ్గిన సిజేరియన్‌లు**

**- వైద్య సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే జారె**



**అశ్వారావుపేట రూరల్, మే 4 ప్రభాతవార్త:**

నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యశాలలో కాన్పుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నాయి. గతంలో నెలకి పది ఉన్న ప్రసవాల సంఖ్య నేడు 23కి చేరింది. ఇందులో 16నార్మల్ డెలివరీలు కాగా 7 సిజేరియన్ సెక్షన్లు అయ్యాయి. గతంలో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీవ్రంగా ఉండే క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు వివిధ సందర్భాలలో వైద్యుల కొరత పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు సూచించగా, జిల్లా కలెక్టర్ అదనపు ప్రోత్సాహకాలు ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వవలసిందిగా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబుని ఆదేశించారు. ప్రోత్సాహకాలతో కూడిన వేతనాలపై ఆకర్షిత్కులైన వివిధ స్పెషలిస్ట్ డాక్టర్‌లను మారుమూల ప్రాంత్కాలైన వివిధ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో నియమించడం జరిగింది. ప్రస్తుతం అశ్వారావుపేట ఆసుపత్రిలో ఇద్దరు ప్రసూతి వైద్యులు, ఇద్దరు మత్తు వైద్యులు, ఒక పిల్లల వైద్యులు, 4 ఎంబిబిఎస్ వైద్యులు ఉన్నారు. స్థానికంగానే ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు డాక్టర్లు అందుబాటులో ఉండటం, రోగులకు మంచి చికిత్స అందుతుండటంతో ప్రజలు సర్కారు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ఎప్పటికప్పుడు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ సహకారం, అధికారుల సమన్వయం, జిల్లా కలెక్టర్ సహకారంతో మౌలిక సదుపాయాల ఏర్పాటు, 24గంటలు అందుబాటులో డాక్టర్లు, సిబ్బంది, అందుబాటులో ల్యాబ్ టెస్టులు, అందుబాటులో ప్రసవానికి సంబంధించిన మందులు ప్రసూతి వార్డుల్లో ఏసీలు, కూలర్లు ఏర్పాటు చేయడం అన్నీ కలగలిపి ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది. భవిష్యత్తులో కూడా పెరిగే అవకాశం ఉంది. విశేషమేమిటంటే ప్రభుత్వ ఆసుపత్రులలో కోత లేకుండా సుఖప్రసవాల సంఖ్య అధికంగా ఉంది. 70శాతం నార్మల్ డెలివరీ అవ్వడం పట్ల రాష్ట్ర టీవీవిపి కమిషనర్ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేటు ఆసుపత్రులతో పోలిస్తే సిజేరియన్ సెక్షన్ సంఖ్య జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో చాలా తక్కువగా ఉంది. సాధారణంగా ప్రైవేటు ఆసుపత్రులలో ఒక కాన్పుకు సుమారు రూ.30వేల నుండి రూ.40వేలు ఖర్చు అవుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో అంకితభావంతో పని చేస్తున్న వైద్య సిబ్బంది, వసతులు, సౌకర్యాలు పెరగడంతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ఆకర్షితులవుతున్నారు. తద్వారా పేద ప్రజలు తమ కాన్పుకి సంబంధించిన స్కానింగ్, రక్త పరీక్షలు, ఆపరేషన్, తదితర ఖర్చుల భారం తగ్గుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న మెరుగైన సేవల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి సిబ్బంది సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో కాన్పు చేయించుకోవడానికి మొగ్గు చూపుతున్నారు.

# పేటలో గాలివాన బీభత్సం

**- ఉరుములు మెరుపులతో ఈదురుగాలులు**

**- తడిసి ముద్దయిన ధాన్యం**

**- ఆగమాగం అవుతున్న రైతన్న**



**అశ్వారావుపేట రూరల్, మే 4 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట మండలంలో ఆదివారం ఉదయం గాలివాన బీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం పడటంతో జనజీవనం స ్తంభించిపోయింది. ఆరబెట్టిన, కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్య రాశులు తడిసి ముద్దయ్యాయి. తడుస్తున్న ధాన్యంను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ఈదురు గాలులతోకూడిన వర్షానికి రైతన్న ఆగమాగం అవుతున్నారు. ధాన్యం కుప్పలు తడిసిపోవడంతో రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి ప్లాస్టిక్ కవర్‌లు, తార్పలిన్ టవర్‌లు ఉపయోగించి ధాన్యంను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. అకాల వర్షాలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని రైతన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంటలు చేతికి అందివచ్చే సమయంలో పాడవడంతో రైతులు తల్లడిల్లిపోతున్నారు. అంతే కాకుండా బలమైన గాలులు వీయడంతో పలుచోట్ల రోడ్లకు అడ్డంగా వృక్షాలు పడ్డాయి. దీంతో పలుచోట్ల రాకపోకలు నిలిచాయి.

# నేటి నుండి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**- తొలిరోజు అశ్వారావుపేట, వినాయకపురంలో అవగాహన**

**అశ్వారావుపేట అర్బన్, మే 4 ప్రభాతవార్త:**

మెరుగైన సాగుపద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో నేడు మండల కేంద్రం అశ్వారావుపేట రైతువేదికలో ఉదయం 8గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది. అనంతరం వినాయకపురంలో కార్యక్రమం జరగనున్నట్లు వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్‌కుమార్ తెలిపారు. 6వ తేదీన నారాయణపురం, 7న అచ్యుతాపురం, 8న అనంతారం, మద్దికొండ, 9న మల్లాయిగూడెం, 12న నారంవారిగూడెం, 13న ఊట్లపల్లి, 15న బచ్చువారిగూడెం, 16న ఆసుపాక, 17న నందిపాడు, 21న దురదపాడు, గుర్రాలచెరువు గ్రామాల్లో, 23న అల్లిగూడెం, 26న చీపురుగూడెం, 30న కుడుములపాడు, రెడ్డిగూడెం, జూన్ 5న పండువారిగూడెం, 6న రాజానగరం, 9న తిరుమలకుంట, 10న ఖమ్మంపాడు, కావిడగుండ్ల గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు జరగనున్నట్లు తెలిపారు. నేటి జూన్ 13 వరకూ వ్యవసాయ కళాశాల పరిధిలో ఆరు వారాల పాటు శాస్త్రవేత్తలు 8 బృందాలుగా ఏర్పడి అశ్వారావుపేట, దమ్మపేట, సత్తుపల్లి, వేంసూరు, ములకలపల్లి మండలాల్లోని 48 గ్రామాల్లో వ్యవసాయ, అనుబంధ అధికారుల సమన్వయంతో రైతు సోదరులకు ఆరు అంశాలపై అవగాహన కల్పించనున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# దమ్మపేటలో పర్యటించిన జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు

**దమ్మపేట, మే 4 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు దారా రమేష్ ఆదివారం దమ్మపేట మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక అయ్యప్పస్వామి దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం మండలానికి 10 మంది వైశ్యులకు ఆర్యవైశ్యమహాసభ సభ్యత్వం అందజేస్తానని చెప్పిన మేరకు దమ్మపేటలో నాళ్ళ రవీంద్ర, పసుమర్తి పుష్ప, దారా మనోజ్, జవ్వాజి రమేష్, బచ్చు సురేష్‌లకు ఐదు సభ్యత్వాలు మండలంలోని పట్వారిగూడెం, మల్కారం, మందపల్లికి మరో ఐదు సభ్యత్వాలు కేటాయించి అందజేశారు. వీరికి గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.1లక్ష వరకూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘువర్కింగ్ ప్రెసిడెంట్ పసుమర్తి రామభద్రం, దారా మల్లిఖార్జునరావు, కక్కిరాల రమేష్, అత్తులూరి వెంకటరామారావు, దారా శ్రీను, పసుమర్తి సత్యనారాయణ, దొడ్డ సుబ్బారావు, గ్రంధి రాఘవేంద్ర, అడపా సాయి, పసుమర్తి సాయిరాం, దొడ్డ వినోద్ తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత కరాటే శిక్షణ కేంద్రంను ప్రారంభించిన సిఐ

**అశ్వారావుపేట రూరల్, మే 1, ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత కరాటే శిక్షణ తరగతులను స్థానిక సిఐ నాగరాజు ప్రారంభించడం జరిగింది. కరాటే ఇన్‌స్ట్రక్టర్ వెంకన్నబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ప్రారంభించిన నాగరాజు మాట్లాడుతూ కరాటే అనేది ఆత్మస్థైర్యాన్ని, క్రమశిక్షణను పెంపొందించుకునేందుకు తోడ్పడుతందని అన్నారు. కావున ఆసక్తి గల విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్షల్ ఆర్ట్స్ అసోసియేట్ ప్రెసిడెంట్, సీనియర్ కరాప మాష్టర్ జి ఏఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 10మందికి ఆర్యవైశ్య మహాసభ శాశ్వత సభ్యత్వాలు

**- త్వరలో కొత్తగూడెంలో వివాహ పరిచయ వేదిక**

**- మండల పర్యటనలో జిల్లా అధ్యక్షులు దారా రమేష్ వెల్లడి**



**అశ్వారావుపేట రూరల్, మే 4 ప్రభాతవార్త:**

ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం 10మందికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ శాశ్వత సభ్యత్వాలు అందజేయడం జరిగిందని ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ పేర్కొన్నారు. ఆదివారం అశ్వారావుపేటలో పర్యటించిన ఆయన స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో మండల అధ్యక్షులు శీమకుర్తి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు లోక్‌నాథ్ గుప్తల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం జిల్లా కార్యాలయ భవనానికి స్థల సేకరణ జరిగిందని, త్వరలో కొత్తగూడెంలో వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేస్తానని, హైదరాబాద్‌లో ఆర్యవైశ్య హాస్టల్‌నందు అర్హులైన పేద విద్యార్థులకు ఉచిత వసతి ఏర్పాటు చేపిస్తానని అన్నారు. అనంతరం 10మందికి సభ్యత్వాలు అందజేసి ఇన్సూరెన్స్ కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగురి నగేష్ కుమార్, జిల్లా కోశాధికారి శీమకుర్తి తాతా శ్రీనివాసరావు, సభ్యత్వ నమోదు కమిటి చైర్మన్ పల్లెర్ల చంద్రశేఖర్, జిల్లా యువజన సంఘ సెక్రటరీ తల్లాడ సాయికుమార్, ఉపాధ్యక్షులు కండె రమేష్, పసుమర్తి అనంతరం, పసుమర్తి శ్రీనివాసరావు, స్థానిక మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, చాంబర్‌ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాదరావు, దారా పుల్లారావు, ముత్తా సుమాకర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో నరేష్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

**వైరా,మే04,ప్రభాతవార్త:**

వైరాలోని బ్రాహ్మణపల్లి రోడ్డులో బస్టాండ్ వెనక కొత్తా కాంప్లెక్స్‌లో నూతనంగా డాక్టర్ బత్తినేని శ్రీహర్ష ఎండి జనరల్ మెడిసిన్‌చే ఏర్పాటు చేయబడిన నరేష్ ఆసుపత్రిని ఆదివారం వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరేష్ ఆసుపత్రి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, డాక్టర్ శ్రీహర్ష ఉత్తమ వైద్యసేవలతో అందరి బంధువుగా ఎదగాలని అనానరు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, కట్ల రంగారావు, మండల కాంగ్రేస్ పార్టీ అద్యక్షులు శీలం నర్సిరెడినడ, మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మాద్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యులు చెరుకూరి చలపతి, ప్రముఖ వైద్యులు లయన్ కాపా మురళీ, డాక్టర్ డి.కోటయ్య, పి.భాస్కర్‌రావు, ఖమ్మం వైద్యులు కన్నెగంటి శివరామకృష్ణ,



వుంద్రు శ్యామ్‌బాబు, కాన్సల్టెంట్ డాక్టర్ రావూరి సాయిదీప్, ప్లాస్టిక్ సర్జన్లు, కొత్తా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ ఐడీ... రేపటి నుంచే రిజిస్ట్రేషన్లు

**- కామేపల్లి ఏవో బి.తారా దేవి**

**కామేపల్లి, మే 4 ప్రభాతవార్త :**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం సోమవారం నుండి కామేపల్లి మండలంలో కొనసా గుతుందని మండల వ్యవసా య శాఖ అధికారి బి.తారా దేవి ఆదివారం తెలిపారు.1 జనవరి 2025 నాటికి డిజిటల్ సైన్ అయిన ప్రతి రైతు తమ ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం,ఆధార్ లింక్ అయిన ఫోనుతో మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికా రులను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్ లో రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడెంటిటీ నెంబర్ )కొరకు నమోదు చేసుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు లబ్ధి పొందాలంటే " ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్లో" 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి అన్నారు.కేంద్ర



ప్రభుత్వ పథకాలు, పీఎం కిసాన్,ప్రధానమంత్రి ఫసల్ బీమా,రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, భారత ఆహార భద్రత మిషన్ వంటి పథకాలు రైతులకు అందాలంటే రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని స్పష్టం చేశారు.రైతులకు ఏ ఈ ఓ లను క్లస్టర్లలోని గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం అందుబాటులో ఉంటారని తెలిపారు.రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం( తెలంగాణ రాష్ట్రంలో ఉన్న భూమి పాస్ పుస్తకాలు అన్నీ తీసుకొని రావాలి ) ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబరు తో సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని తారా దేవి కోరారు.

# వైభవంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- నాటి గురువులకు ఘన సన్మానం**

**- ఉత్తమ ఫలితాలను సాధించిన టెన్త్ విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత**

**- కామేపల్లి ఉన్నత పాఠశాల అభివృద్ధికి తోడ్పడతామని స్పష్టికరణ**

**కామేపల్లి, మే 4 ప్రభాతవార్త :**

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వైభవం గా జరిగింది.20082009 బ్యాచ్ కి చెందిన పదో తరగతి విద్యార్థులు 120 మంది ఒకే వేదిక మీదికి వచ్చి ఆత్మీయ సమ్మేళనాన్ని ఆనందంగా జరు పుకున్నారు.ఈ సందర్భంగా ఒకరితో మరొకరు నాటి జ్ఞాప కాలను నెమర వేసుకున్నారు. నాటి గురువులు సుధాకర్, కే.శ్రీనివాస్ రావు, కొండలరావు , సావిత్రి, ప్రస్తుత పాఠశాల ప్ర ధానోపాధ్యాయురాలు ఏ.శైల లను శాలువా కప్పి పూలమా లతో ఘనంగా సన్మానించారు. వారి బోధన సేవలను ప్రశంసిం చారు.గత



నెలలో ప్రకటించిన టెన్త్ ఫలితాలలో పాఠశాలలో ఉత్తమ ఫలితాలను సాధించి ఆదర్శంగా నిలిచిన జర్పల రమ్యశ్రీ, తో పాటు ఇతర విద్యార్థులకు ప్రోత్సా హక బహుమతులు అందజేసి వారి ప్రతిభను ప్రశంసించారు.పాఠ శాల అభివృద్ధికి తమ వంతు తోడ్పడుతామని స్పష్టం చేశా రు.పండుగ వాతావరణంలో కోలాహాలంగా నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థు లు అజ్మీర పృథ్వీరాజ్, అజ్మీర ప్రేమ్ కుమార్, అజ్మీర కృష్ణ, పూజల శివకృష్ణ, అజ్మీర రాజశేఖర్, అజ్మీర రవీందర్, అజ్మీర మహేందర్, ఏర్పుల మహేష్, షేక్ హుస్సేన్, నగేష్, రాము, స్వాతి, లలిత, తారా దేవి తదితరులు పాల్గొన్నారు.



# నేడు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి**

**కామేపల్లి, మే 4 ప్రభాతవార్త:**

కామేపల్లి రైతు వేదికలో సోమ వారం ఉదయం 10:30 గంట లకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపి ణీ చేస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహ్ రెడ్డి ఆదివారం తెలిపారు. లబ్ధిదారులు,మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ శాఖ అధ్య క్షులు,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు,యువ జన కాంగ్రెస్ నాయకులు,ఇం దిరమ్మ కమిటీ సభ్యులు,మ హిళా నాయకులు,కార్యకర్త లు,లబ్ధిదారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# స్నానాల లక్ష్మీపురంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి

**వైరారూరల్,మే04,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో పర్యటించి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న స్నానాల ఘాట్, స్నానాల గదులు, ప్రహారీగోడ, వైరా నది వాగుపై నిర్మాణం చేయనున్న రిటైనింగ్ వాల్, చెక్‌డ్యామ్‌పై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ నిర్దేశించుకున్న గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పిసిసి జనరల్ సెక్రటరీ నూతి సత్యనారాయణ గౌడ్, మల్లు రామకృష్ణ,జక్కంపూడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించిన్ల హై స్కూల్ హెచ్ఎం

**- మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని రమ్యశ్రీ కి ప్రోత్సాహక బహుమతి అందజేత**

**కామేపల్లి, మే 4 ప్రభాతవార్త :**



కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలలో పదో త రగతి పరీక్షలలో జర్పల రమ్య శ్రీ 557 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది.ఆదివారం పాఠశాల లో ప్రథమ,ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థు లను,వారి తల్లిదండ్రులను పాఠశాల ప్రధా నోపాధ్యాయు రాలు ఏ.శైల,పాఠశాల సిబ్బం ది ఘనంగా సన్మానించారు. మండలం లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని జరపల రమ్యశ్రీ కి పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు శైల ప్రైజ్ మనీ తో పాటు ప్రత్యేక బహుమతు లను కూడా అందజేయడం జరిగింది.ప్రైవేటు పాఠశాలల కు దీటుగా ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థిని మండలంలో ప్రథమ స్థానంలో నిలవడం చాలా సంతోషకర మన్నారు.ఇదే విధంగా విద్యా ర్థులు మునుముందు కూడా ఉత్తమ ఫలితాలను సాధించి విద్యారంగంలో రాణించి ఉన్న త స్థానాల్లో నిలవాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యుడు ఎల్.బాలాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత సర్దార్ జలగం వెంగళరావు

## - 103వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట

**సత్తుపల్లి మే 4 ప్రభాతవార్త :**

ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఉమ్మడిఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత స్వర్గీయ సర్దార్ జలగం వెంగళరావు 103వ జయంతి వేడుకలు సత్తుపల్లిలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు హాజరై ఆదివారం ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి పట్టణ శివారు జేవిఆర్ పార్కు వద్ద ఏర్పాటుచేసిన సర్దార్ జలగం వెంగళరావు కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే దంపతులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1922 మే 4 నా కళింగ రాజ్యంలో జన్మించిన సర్దార్ జలగం వెంగళరావు 1944లో ఖమ్మం జిల్లా వి ఎం బంజర్ దగ్గర బయ్యన్నగూడెం కు వచ్చి స్థిరపడ్డారని వారు తొలిసారిగా 1959లో ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ గా పదవి అలంకరించి దశల వారీగా ముఖ్యమంత్రి కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి వరకు వివిధ పదవులు అలంకరించే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి పదవులకు వన్నె తెచ్చారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. 1973లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి ఆనాడు విద్యాభివృద్ధికి, వ్యవసాయ రంగానికి సాగునీటి ప్రాజెక్టులను, ఆర్టీసీ బస్ స్టేషన్ లో ఎన్నో ప్రజా అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు పార్టీపట్టణ అధ్యక్షులు గాదేచేన్నారావు, పార్టీ నాయకులు తోట సుజలా రాణి గణేష్, చల్లగుండ్ల నరసింహారావు, దొడ్డ శ్రీనివాసరావు, ఇమ్మినేని ప్రసాదు, పింగళి శామ్యూల్, ఎండి కమల్ పాషా, నాగళ్ళప్రసాదు, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.



# పలు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు...

**సత్తుపల్లి మే 4 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణంలోని విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు ఉమామహేశ్వరి దంపతులకుమార్తె కావ్య వరుడు మహేష్ నిశ్చయ తాంబూలా వేడుకలలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని విశ్వశాంతి స్కూల్లో ఆదివారం జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే



మండలంలోని రేజర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కాసర్ల రాంబాబు సావిత్రి మనవడు అన్న ప్రశ్న వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్లు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వారి వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు తోట సుజలా రాణి పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు పార్టీ ప్రముఖులు చల్లగుల్ల నరసింహారావు ఎండి కమల్ పాషా భీమిరెడ్డి సుబ్బారెడ్డి మాజీ సర్పంచ్ జక్కులు ప్రభాకర్ రావు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# ప్రమాదకరంగా ఎన్ఎస్పి కాల్వ కట్ట

**కల్లూరు, మే 05, ప్రభాతవార్త**


కల్లూరులో మధిర ఎన్ఎస్పి బ్రాంచ్ పరిధిలో చంద్రుపట్ల, రఘునాథగూడెం, ఎర్రబోయినపల్లి, చెన్నూరు, పెద్ద కోరుకొండి, చిన్నకోరుకొండి సాగర్ కాల్వ కట్టలు ప్రమాదకరంగా ఉన్నాయని, మరమ్మత్తులు జరిపించాలని రైతులు కోరుతున్నారు. పలు గ్రామాల పరిధిలో మైనర్ కాల్వ కట్టలు ప్రమాదకరంగా ఉన్నాయని, కాలువల్లో పిచ్చి చెట్లు, ఇసుక మేటలు, షట్టర్లు తుప్పుపట్టే ఉన్నాయని, ఆ సమస్యలను పరిష్కరించాలని ఆయకట్టు రైతులు, ప్రజలు కోరుతున్నారు.



# ఓణీల వేడుకలో చిన్నారులను ఆశీర్వదించిన వత్సవాయి రవి

**కొణిజర్ల మే 4 ప్రభాతవార్త:**

మండలంలోని కొండ వనమాల సీతారామపురం గ్రామంలో చిన్నారుల ఓణీల వేడుక,అన్న ప్రసన్న కార్యక్రమంలో శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ గ్రూప్ ఆఫ్ సంస్థల చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వత్స వాయి రవి ఆదివారం పాల్గొని చిన్నారులను దీవించారు.గ్రామానికి చెందిన మరీదు నాగేశ్వరరావు పెద్ద కుమార్తె పావని ఓణీల వేడుక చిన్న కుమార్తె లాస్య అన్న ప్రసన్న కార్యక్రమంలో చైర్మన్ రవి ముఖ్యఅతిథిగా పాల్గొని వారికి అక్షింతలు వేసి దీవెనలు అందించి ప్రత్యేక జ్ఞాపకం అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమ సొంత పుట్టిన గ్రామంలో చిన్నారుల వేడుకలో పాల్గొని వారికి దీవెనలు అందించటం తమకెంతో సంతోషంగా ఉందని చెప్పారు.వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడు మంచి భవిష్యత్తును ప్రసాదించాలని రవి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు కంపెనీ సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీ తోట వెంకటేశ్వర్లు,



మోటపోతుల బాబురావు తదితరులు ఉన్నారు.




# జట్పీహెచ్ఎస్ పేరువంచ స్కూల్కు డ్రిల్ వితరణ

**కల్లూరు, మే 05, ప్రభాతవార్త**

కల్లూరు మండలం, పేరువంచ గ్రామంలో గతంలో చదువుకున్న పేరువంచ జట్పీహెచ్ఎస్ స్కూల్ 2003 పదవ తరగతి బ్యాచ్ ఆదివారం సమావేశం అయాయరు. పాత స్నేహితులు అందరు ఒకటై చదువుకున్న జట్పీహెచ్ఎస్ పేరువంచ స్కూల్కు సుమారు రూ. 30 వేలు డ్రిల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్య అతిధిగా హాజరై చదువుకున్న స్కూల్కు సహాయం చేసిన పూర్వ విద్యార్ధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల, పట్టణ పేరువంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, 2003 బ్యాచ్ పాల్గొన్నారు.

# సాయికుమార్ జన్మదినం సందర్భంగా బస్టాండ్లో ఉచిత మజ్జిగ పంపిణి



**కల్లూరు, మే 05, ప్రభాతవార్త**

కల్లూరు పట్టణానికి చెందిన ఏసి, ఫ్రిజ్ టెక్నీషియన్ పొదిల సాయికుమార్ పుట్టిన రోజు సందర్భంగా కల్లూరు బస్టాండ్లో ఆదివారం ఉచిత మజ్జిగ పంపిణి చేశారు. వేసవిలో ప్రయాణీకులకు, ఆర్టిసి సిబ్బందికి వడదెబ్బ నుండి ఉపశమనం కల్పించాలనే సంకల్పంతో కల్లూరు బస్టాండ్లో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సాయికుమార్ తన పుట్టిన రోజు సందర్భంగా ఉచిత మజ్జిగ పంపిణీ చేయడం పట్ల టీం సత్తుపల్లి తరఫున, ప్రయాణీకుల తరఫున సాయికుమార్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# మణుగూరులో చోరి



**మణుగూరు, ప్రభాతవార్త, మే04 :**

మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్ గ్రామంలో ఎస్కే హస్సిన ఇంట్లో దొంగలు చోరికి పాల్పడ్డారు. దొంగలు ఇంట్లో బీరువాల్లో ఉన్న కొంత నగదుతో పాటు బంగారం, వెండి, చీరెలు, బియ్యం ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు మణుగూరు పోలీస్లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# టిడిపిని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి

## -టిడిపి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్‌లు అప్పారావు, కరుణాకర్ వెల్లడి

నేలకొండపల్లి, మే 4 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని టిడిపి పాలేరు నియోజకవర్గం పరిశీలకులు మల్లెంపాటి అప్పారావు, కొండబాల కరుణాకర్ వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల విషయమై ఆదివారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు మండల టిడిపి పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిడిపి గ్రామ కమిటీల ఎన్నికల విధి విధానాలను వారు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు. అన్ని గ్రామాలలోని గ్రామ కమిటీల ఏర్పాటుకు తగు పేర్లను వారు సేకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా, మండల నాయకులు పాలడుగు కృష్ణప్రసాదు, నూరపనేని రామకృష్ణ, నూక హనుమంతరావు, గోగినేని వెంకట సీతారామారావు, తలశిల గోపాలరావు,



పావులూరి వెంకటేశ్వరరావు, అక్కినేని నాగేశ్వరరావు, వీసం శ్రీనివాసరావు, నల్లమల వెంకటేశ్వరరావు, ఏలూరి శ్రీనివాస్, వంకాయలపాటి పద్మ, గుండు శ్రీనివాస్, రావెళ్ళ వెంకటేశ్వర్లు, తాటికొండ నాగేశ్వరరావు, కారంగుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




# ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో పేరు నమోదుకు ధరఖాస్తు చేసుకోండి

## -మండల ఏవో ఎం.రాధ వెల్లడి

నేలకొండపల్లి, మే 4 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పథకాలను లబ్ధిగా పొందాలంటే 'ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్'లో రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడెంటిటీ నెంబర్) పొందేందుకు పేరు నమోదు కొరకు రైతులు ధరఖాస్తు చేసుకోవాలని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి ఎం.రాధ వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో మండల ఏవో ఎం.రాధ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను లబ్ధిగా పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తప్పని సరి ఆమె చెప్పారు. ఈ నెల 5వ తేదీ నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు భూ భారతి




పోర్టల్‌లో భూమి ఉన్న ప్రతి రైతు వారి ఆధార్‌కార్డు, పట్టాదార్ పాసు పుస్తకం, ఆధార్‌లింక్ అయిన ఫోన్‌తో ఆయా క్లస్టర్ పరిధి లోని వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈవో)లను సంప్రదించాలని ఆమె చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, పిఎం కిసాన్, ప్రధానమంత్రి పసల్ బీమా, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, భారత ఆహార భద్రత మిషన్ వంటి మరెన్నో పథకాలు రైతులకు అందాలంటే రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని ఆమె చెప్పారు. సోమవారం నుంచి వ్యవసాయ క్లస్టర్‌ల పరిధి లోని ఏఈవోలు రైతు వేదికల్లో అందుబాటులో ఉంటారని ఆమె చెప్పారు. రైతులు తమ ఆధార్‌కార్డు, పట్టాదార్ పాసుపుస్తకం, ఆధార్‌లింక్ అయిన ఫోన్ నెంబర్‌తో ఏఈవోలను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో పేరు నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మీషన్‌ల కోసం ధరఖాస్తులు చేసుకోండి

## -ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి

నేలకొండపల్లి, మే 4 ప్రభాతవార్త:



2025-26 విద్యా సంవత్సరంకు గాను బిఏ, బిఎస్సీ, బికామ్ వంటి డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ విడుదల అయ్యిందని, డిగ్రీలో ప్రవేశాల కోసం మూడు విడతల్లో దోస్త్ కౌన్సిలింగ్ ప్రక్రియను నిర్వహిస్తారని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ నేలకొండపల్లి, ముదిగొండ, ఇతర గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన విశాలమైన భవన సముదాయం, ల్యాబ్స్, అత్యత అనుభవం కల్గిన అధ్యాపక బృందం, అధిక ఉత్తీర్ణత శాతం, కళాశాల ఆవరణలో ఉచిత బాలుర, బాలికల హాస్టల్ వసతి సదుపాయం ప్రభుత్వం కల్పించిందని ఆమె అన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. ఈ నెల 21వ తేదీ వరకు రూ.200లు చెల్లించి 'దోస్త్'లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, తొలిదశ సీట్ల కేటాయింపు వివరాలను ఈ నెల 29న ప్రకటిస్తామని ఆకళాశాల దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. దోస్త్ రిజిస్ట్రేషన్ కొరకు విద్యార్థి ఇంటర్ మెమో జీరాక్స్, 10వ తరగతి మెమో జీరాక్స్, ఆధార్‌కార్డు జీరాక్స్, 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్‌లు, పాస్‌పోర్టు సైజ్ ఫోటో, విద్యార్థి ఆధార్ లింక్ అయిన మొబైల్ నెంబర్, మీసేవా కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం 2024 ఏప్రిల్ ఒకటవ తేదీ తర్వాత తీసుకున్నది మాత్రమే చెల్లుబాటు అవుతుందని చెప్పారు. మరిన్ని వివరాలకు కోసం ఈ క్రింది సెల్ నెంబర్ 9885079090, లేదా 9550272092 లేదా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని ఆకళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు.

# ఘనంగా గౌతమ బుద్ధుని జయంతి వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

బౌద్ధ మత స్థాపకుడు గౌతమ బుద్ధుని 2569వ జయంతిని ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరిగింది.



ఈ సందర్భంగా ఛలో బుద్ధగయ వడకాపూర్ దూళికట్ట లో నిర్వహించు బుద్ధుని జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను సందేల వెంకన్న ఆవిష్కరించారు. ఈనెల 20న జరిగే బుద్ధ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చందుపట్ల జనార్ధన్, కామెర లక్ష్మణ్, నాగెల్లి చంద్రారెడ్డి, సొల్లు బాబు, ఇల్లందుల సమ్మయ్య, కట్కూరి రాజేందర్, రామ్ రాజేశ్వర్, రాజేష్, తునికి సమ్మయ్య, మల్లయ్య, మల్లికార్జున్, అచ్యుత్, సమ్మయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని పివిఆర్ గార్డెన్స్ లో ఆదివారం రాహుల్ - కార్తీక ల వివాహం జరుగగా పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. మాదాసు మొగిలి - పుష్పలీల తనయుడు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు, మాల విద్యార్థి విభాగం రాష్ట్ర జేఏసీ చైర్మన్ హైకోర్టు అడ్వకేట్ మాదాసు రాహుల్ - కార్తీక వివాహానికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, గద్దర్ కొడుకు సూర్యం, గెల్లు శ్రీనివాస్ యాదవ్, మందల భాస్కర్, దామల్ల సారయ్య, నాగం కుమార్ స్వామి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# ధ్వజస్తంభ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ఆహ్వానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని పాతవాడలో ఈనెల 23 న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జరిగే ధ్వజ స్తంభ ప్రతిష్ఠకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎంపి బండి సంజయ్ కుమార్ ను దేవాలయ ధర్మకర్తల మండలి ఆహ్వానించారు. ఆదివారం కరీంనగర్ లోని మంత్రి స్వగృహంలో ధర్మకర్తల మండలి వెళ్లి ఆయనను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి చిన్న జీయర్ స్వామి సైతం హాజరవుతున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ క్యాస చక్రధర్, ఆలయ అర్చకులు చెరుకుపల్లి శ్రీధరాచార్యులు, ఆలయ కమిటి సభ్యులు అరుణ్, శ్రావణ్ కుమార్, గంగిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నామ క్రిష్ణయ్య పుట్టినరోజు వేడుకలు

నేలకొండపల్లి, మే 4 ప్రభాతవార్త:




మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నామ క్రిష్ణయ్య జన్మదిన వేడుకలను ఆదివారం స్థానిక మధుకాన్ షుగర్స్ ఎంప్లాయిస్ అండ్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం, తలసేమియ బాధితుల సహాయార్థం రక్తదానం చేశారు. ఖమ్మం అన్న క్యాంటీన్ లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధుకాన్ షుగర్స్ సంస్థ ఏవీపీ కోటయ్య, డీజీఎం కేన్ అప్పారావు, ఏజీఎం హెచ్‌ఆర్ నరేష్, సంస్థ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

# నిధుల లేమితో గ్రామ పంచాయితీ

**-గ్రాంట్ విడుదల చేయని ప్రభుత్వాలు**

**-7 నెలలుగా జమ కాని నిధులు**

**-అగమ్య గోచరంగా పంచాయతీల నిర్వహణ**

**-వేసవిలో మరింత ప్రభావం చూపుతున్న నిధుల లేమి**

**కారేపల్లి, మే4, ప్రభాతవార్త :**

అభివృద్ధి నిధులు విడుదల కాకపోవడంతో నేడు గ్రామపంచాయతీల పరిస్థితి దుర్భరంగా మారింది పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వకపోవడంతో పాటు చిన్న పనులకు సైతం పైకం లేక ప్రభుత్వ నిధుల కోసం నిరీక్షిస్తున్న తీరుప్రభుత్వ మారితే ప్రజల జీవితాలు బాగుపడతాయని తమ ఊర్లు అభివృద్ధి చెందుతాయని ఆశించి భంగపడటం సగటు మనిషికి షరా మామూలు అయింది. గత ప్రభుత్వం పనిచేయలేదనే వ్యతిరేకతతో ప్రజలు మరొక పార్టీకి అధికారాన్ని కట్టబెడితే ఈ ప్రభుత్వము కూడా అదే దారిలో నడుస్తుండటం గమనార్హం. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అనే నినాదంతో గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలు రాష్ట్ర ఆర్థిక సంఘం నుంచి ప్రతినెల నిధులను కేటాయిస్తూ ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం సైతం కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులను గ్రామాలకు విడుదల చేస్తాయి. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల కోసం ప్రత్యేక ప్రణాళికలు చేపట్టి అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా నిధుల విడుదల ప్రారంభించింది. మొదట్లో బాగానే ఉన్నా సుమారు గత కొన్ని నెలల నుంచి రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రావడం ఆగిపోయాయి. దీంతోపాటుగా కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సైతం సుమారు 7 నెలలుగా పంచాయతీలకు జమ కావడం లేదు. గత 22 నెలలో కేవలం ఒక నెల మాత్రమే పంచాయతీల ఖాతాకు రాష్ట్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన నగదును జమ చేసింది. ఇలా నిధుల లేమితో పంచాయతీల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిపోయింది. గ్రామాలలో ఏ చిన్న పని చేయాలన్నా డబ్బుతోనే ముడిపడి ఉంటుంది. ఐదు నెలల నుంచి పంచాయతీలో పనిచేసే మల్టీపర్పస్ సిబ్బందికి జీతాలు సైతం ఇవ్వకుండానే పంచాయతీ కార్యదర్శులు నెట్టుకొస్తూ పనులు చేపిస్తున్నారు. ఒకవైపు ఉన్నతాధికారుల ఆదేశాలు, మరొకవైపు స్థానిక గ్రామ ప్రజలు, రాజకీయ ప్రతినిధుల నుంచి ఒత్తిళ్లతో క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యదర్శులు మానసిక వేదనకు గురవుతున్నారు. నిధుల లేమితో పనులు చేయించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా పంచాయతీ సిబ్బందిని




పనిచేయించడం కత్తి మీద స్వాముల తయారైంది. పలు పంచాయతీలలో కార్యదర్శులు అప్పులు చేసి పనులు చేస్తూ తమ విధులు నిర్వహిస్తున్న వైనం ఒక గ్రామపంచాయతీలో నెలవారీ నిధులతో సిబ్బంది జీతాలు, ట్రాక్టర్ ఈఎంఐలు, వాటి నిర్వహణ, ఇతర పారిశుద్ధ్య కార్యక్రమాలు, విద్యుత్ బిల్లులు లాంటి ఎన్నో అంశాలు ముడిపడి ఉంటాయి. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు సుమారు 22 నెలల నుంచి జమ కాకపోయినా కేంద్రం నిధులు రావడంతో ఇప్పటివరకు పంచాయతీలు కాలం గడుపుకుంటూ వచ్చాయి. సుమారు గత ఐదు నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సైతం జమ కాకపోవడంతో పంచాయితీలలో ట్రాక్టర్ ఈఎంఐలు కట్టలేక, పంచాయితీ సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. చిన్న పంచాయతీలకు నిధులలేమి సమస్య పెద్దగా ఇబ్బంది పెట్టకపోయినా పెద్ద పంచాయతీలు మాత్రం నిధుల లేమి బారినబడి నిధులో రామచంద్ర అంటూ ఎదురుచూస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16నెలలు గడుస్తున్నా పంచాయతీల నిధులు మాత్రం విడుదల చేయలేదు. పంచాయతీ కార్యదర్శుల జీతాలు గత ప్రభుత్వం ఆలస్యంగా వేయడంతో సదరు ఉద్యోగులు గత ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడింది. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలను ఒకటి నుంచి 5వ తేదీలోపే జమ చేస్తున్నా ఆ జీతాలు మొత్తం పంచాయతీలో పనిచేసేందుకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందని పంచాయతీ కార్యదర్శులు అంతర్ మథనం చెందుతున్నారు. ప్రస్తుత వేసవికాలం కావడంతో ఎక్కడా కూడా నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తే గ్రామాలలో తలెత్తే చిన్న చిన్న పైపులైను లీకేజీలను సైతం మరమత్తులు చేయించలేని విధంగా ఆర్థిక పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితులలో ఏం చేయాలో దిక్కుతోచని విధంగా క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సకాలంలో గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేస్తే ఆటంకాలు తలెత్తకుండా ఉంటాయి.

# కమ్యూనిస్టు యోధుడు గురుప్రసాదరావుకు ఘన వీడ్కోలు

**- భారీగా తరలి వచ్చిన సీపీఐ శ్రేణులు, అభిమానులు**

**- జనందోహం నడుమ గురుప్రసాద్ అంతిమయాత్ర**

**- వైద్య విద్యార్థుల పరిశోధనకు మృతదేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగింత**

**- నివాళులర్పించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే కూనంనేని**



**కొత్తగూడెం, మే 4 - ప్రభాతవార్త:**

సిపిఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు యోధులు, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద రావుకు సిపిఐ, ప్రజాసంఘాల శ్రేణులు, అభిమానులు, న్యాయవాదులు ఘన వీడ్కోలు పలికారు. 93 ఏళ్ల గురుప్రసాద్ వృద్ధాప్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని తన బంధువుల గృహంలో మృతి చెందాగా ఆయన భౌతికకాయాన్ని ఆదివారం పార్టీ శ్రేణులు, ప్రజల సందర్శనార్థం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌కు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు బి అయోధ్యతోపాటు పలువురు ప్రముఖులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వై. ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో కూనంనేని మాట్లాడారు. గురుప్రసాద రావు ఉత్తమ కమ్యూనిస్టు అని, తన తుది శ్వాస వరకు ప్రజా సేవకే అంకితమయ్యారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారని, ఈ ప్రాంతంలో పార్టీ నిర్మాణం, విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేశారని, అనేక మందిని నాయకులుగా తీర్చిదిద్ది కమ్యూనిస్టు పార్టీకి అందించారన్నారు. న్యాయవాదిగా పేదలపక్షం వహించాడని, మానవతా వాదిగా నిస్వార్థంగా పేదవర్గాల సేవలందించాడని, ఆయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కొత్తగూడెం, పరిసర మండలాల్లో రాజకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తి గురుప్రసాద్ అని, ప్రజాఉద్యమాలతో కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను, జిల్లా ప్రతిష్టను పెంచిన వ్యక్తి గురుప్రసాద్ అని, ఎలాంటి పదవులు ను ఆశించ కుండా కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి చేశారని, ఆయన మృతి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలను తీరని లోటని, అమర నేతల ఆశయాల సాధన దిశగా ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. అనంతరం శేషగిరిభవన్ నుంచి కొత్తగూడెం వైద్య కళాశాల వరకు జనసందోహం నడుమ అంతిమయాత్ర జరిగింది. కుటుంబ సభ్యుల కోరిక మేరకు గురుప్రసాద్ భౌతికకాయాన్ని వైద్యవిద్యార్థుల పరిశోధన నిమిత్తం కొత్తగూడెం వైద్య కళాశాలకు అప్పగించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, తాటి వెంకటేశ్వర్లు, పాకలపాటి పెద్దబ్బాయి, ప్రముఖ వైద్యులు రమేష్ బాబు, రామ్మోహనరావు, పట్టాభి, లాయర్స్ అసోసియేషన్ నాయకులు లక్కినేని సత్యనారాయణ, రాధాకృష్ణ, కోటం రాజు, ఎల్లంకి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జున్ రావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వి పూర్ణచందర్ రావు, కందుల భాస్కర్, భూక్యా దస్రు, గెడ్డాడు నగేష్, కొమారి హన్మంతరావు, మునిగడప వెంకటేశ్వర్లు, రాహుల్, ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, కె రత్నకుమారి, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు వున్నారు.



# మాజీ ఎమ్మెల్యే చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ప్రారంభం

**- పాల్గొన్న మంత్రి తుమ్మల, మాజీ మంత్రి వనమా**

**కొత్తగూడెం, మే 4 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మాజీ ఎమ్మెల్యే, గురుదక్షిణ ఫౌండేషన్



వ్యవస్థాపకులు చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా మాట్లాడుతూ... చేకూరి కాశయ్య నిబద్ధత, నిజాయితీ గల నాయకుడని, వారితో కలిసి పనిచేయడం నాకు చాలా సంతోషం అనిపించిందని, వారి విగ్రహాన్ని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఏర్పాటు చేసేందుకు నా సహకారం ఉండటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాజకీయాలకతీతంగా అందరికీ సుపరిచితుడు చేకూరి కాశయ్య అని, కొత్తగూడెం నడిబొడ్డులో చేకూరి కాశయ్య విగ్రహ ప్రతిష్ట ఏర్పాటుకు మాజీ మంత్రి వనమా కృషి అమోఘమని, అధికారులు వద్దన్నా కూడా పట్టు పట్టి చేకూరి కాశయ్య విగ్రహ ప్రతిష్టకు వనమా ఈ స్థలాన్ని కేటాయించడం చాలా సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు రుక్మందర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, లక్ష్మీదేవిపల్లి మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగబాబు, గౌస్, హుస్సేన్, మజీద్, బొమ్మిడి రమాకాంత్, బంధుగుల శ్రీధర్, బి. శీను, హైమత్ వినోద్, సురేందర్, ఆవునూరు చంద్రయ్య, దూదల కిరణ్, జానీ, అశోక్, నగేష్, వాసు మల్ల గౌతం తదితరులు పాల్గొన్నారు.

